

కల్లెడ గ్రామంలో

2లో

## నాలుగు కుటుంబాల కుల బహిష్కరణ



కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 11, సెప్టెంబర్ 2025 16 పేజీలు



కాంగ్రెస్ హయాంలోనే

సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త: ప్రజలు ఓటు ద్వారా మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టే విధంగా తీర్మానం చేశారని, కేవలం కమిషన్లు దోచుకోవడం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగిందని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగారములు గనుల భూగర్భ జలముల శాఖామంత్రి గడ్డం వివేక్ అన్నారు. బుధవారం సకల జనుల సన్మాన కార్యక్రమం లో మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ నిర్వహించారు.

2లో

# ఇందిరమ్మ ఇండ్లు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి .. కార్మిక ఉపాధి, శిక్షణ, కర్మాగారములు గనుల భూగర్భ జలముల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

### 21వ నుండి మావోయిస్టు

## స్థాపనా వార్షికోత్సవాలు

**ప్రజలు విప్లవ స్ఫూర్తితో నిర్వహించండి**

**మావోయిస్టు కేంద్ర కమిటీ పేరిట లేఖ విడుదల**





2లో

జమ్మికుంట / హుజురాబాద్ ప్రభాత వార్త: సిపిఐ మావోయిస్టు 21 స్థాపన వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవస్ఫూర్తితో నిర్వహించండి అంటూ ఆ పార్టీ కేంద్ర కమిటీ పేరిట లేఖ విడుదల చేశారు. గత సంవత్సరం విప్లవ ప్రతిఘాతక ఖికగార్ఖి యుద్ధాన్ని ప్రతిఘటిస్తూనే పార్టీ 20వ వార్షికోత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నా మని, ఆ వార్షికోత్సవాల సందర్భంగా యావత్తు పార్టీకి, విప్లవోద్యమానికి కేంద్రకమిటీ నిర్దేశించిన కర్తవ్యాల సాధనకు గత సంవత్సర కాలంగా కగార్ యుద్ధాన్ని విఫలం చేసేందుకు పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., స్థానిక నిర్మాణాలు అత్యంత సాహసోపేతంగా, దృఢసంకల్పంతో కృషి చేస్తున్నాయని, ఈ కృషిలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, పీ.ఎల్.జీ.ఏ. బలగాలకు, ప్రజా నిర్మాణాల కార్యకర్తలకు, అన్ని రంగాల నాయకులకు, విప్లవ ప్రజానీకానికి, విప్లవ శ్రేయోభిలాషులకు మన కేంద్రకమిటీ విప్లవాభినందనలు తెలియజేస్తోందని పేర్కొన్నారు.

### వినియోగదారులకు అందుబాటులో ఇసుక

## ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



2లో

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక బజారును ఏర్పాటు చేశామని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వాణినగర్‌లో ప్రభుత్వ ఖానిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని అందుకుగాను సాండ్ బజార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.

**ఇసుక దోపిడీని అరికట్టేందుకే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం...**

**జగిత్యాల కేంద్రంలో ఇసుక బజారును ప్రారంభించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ఇసుక బజార్‌ఖిలను సద్వినియోగం చేసుకోవాలి కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

# వినియోగదారులకు అందుబాటులో ఇసుక

## ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

ఇసుక దోపిడీని అరికట్టేందుకే

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం...

జగిత్యాల కేంద్రంలో ఇసుక బజారును ప్రారంభించిన

సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ఇసుక బజార్‌ఖి లను సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఇసుక బజారును ఏర్పాటు చేశామని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్డూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వాణినగర్‌లో ప్రభుత్వ ఖానిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం పటిష్టమైన చర్యలు చేపడుతుందని అందుకుగాను సాండ్ బజార్ లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. సాండ్ బజార్ ల ద్వారా ప్రజలకు తేలికగా ఇసుక లభిస్తుందని, స్టాక్ పాయింట్ల వద్ద 800 చెల్లిస్తే ఇసుక ఇంటికే వస్తుందని తెలిపారు. అదేవిధంగా ఇసుక దోపిడీని, దళారీ వ్యవస్థను అరికట్టేందుకు సాండ్ బజార్ లు దోహదపడుతాయని తెలిపారు. స్టాక్ పాయింట్ల వద్ద ఇసుక తరలించడానికి లారీలు అందుబాటులో ఉంటాయని, ఇవి 24 గంటలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకుంటున్న లబ్దిదారులకు ఇసుక కొరత లేకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇదివరకే హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో సాండ్ బజార్ లు ఏర్పాటు ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని అవి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూజగిత్యాల ప్రాంతం వారు సాండ్ బజార్ లను సద్వినియోగం చేసుకోవాలనీ కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. జిల్లాలో కోరుట్ల, కథలాపూర్, ఇబ్రహీంపట్నం ఏరియాలో మాత్రమే ఇసుక రీచ్‌లు ఉన్నందున జగిత్యాల, ధర్మపురి నియోజకవర్గ ప్రజలకు ఇసుక కొనుగోలు చేయడం భారంగా మారిందని తెలిపారు. అందువల్ల ప్రభుత్వం తెలంగాణ ఖనిజాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో ముదున్నర ఎకరాల్లో ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. స్వంత అవసరలకు ఇసుక ఉపయోగించుకునే వినియోగదారులు స్థానిక ఎమ్మార్వో వద్ద రూ.800 చాలాన రూపంలో చెల్లించి ఇసుక పొందాలని తెలిపారు. రవాణా వాహనాలకు, కూలీలకు అదనపు రూపాయలు వినియోగదారులే చెల్లించాలని తెలిపారు. త్వరలో వెల్గటూర్ మండలంలో ఇసుక బజార్ ఏర్పాటుకు పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం ఉచితంగా ఇసుక లభిస్తుందని తెలిపారు. అనుమతులు లేని ఇసుక అక్రమ రవాణపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిటిజిఎండిసి జనరల్ మేనేజర్ శ్రీనివాస్, అదనపు కలెక్టర్ బిఎస్. లత, జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, ప్రాజెక్ట్ అధికారి వినయ్, మరియు సంబందిత అధికారులు పాల్గొన్నారు.

21వ నుండి మావోయిస్టు

# స్థాపనా వార్షికోత్సవాలు

ప్రజలు విప్లవ స్ఫూర్తితో నిర్వహించండ

మావోయిస్టు కేంద్ర కమిటీ పేరిట లేఖ విడుదల

**జమ్మికుంట / హుజురాబాద్ :** సిపిఐ మావోయిస్టు 21 స్థాపన వార్షికోత్సవాలను సెప్టెంబర్ 21 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవస్ఫూర్తితో నిర్వహించండి అంటూ ఆ పార్టీ కేంద్ర కమిటీ పేరిట లేఖ విడుదల చేశారు. గత సంవత్సరం విప్లవ ప్రతిఘాతక ఖీకగార్‌ఖి యుద్ధాన్ని ప్రతిఘటిస్తూనే పార్టీ 20వ వార్షికోత్సవాలను ఉత్సాహంగా జరుపుకున్నామని, ఆ వార్షికోత్సవాల సందర్భంగా యావత్తు పార్టీకి, విప్లవోద్యమానికి కేంద్రకమిటీ నిర్దేశించిన కర్తవ్యాల సాధనకు గత సంవత్సర కాలంగా కగార్ యుద్ధాన్ని విఫలం చేసేందుకు పార్టీ, పీ.ఎల్.జీ.ఏ., స్థానిక నిర్మాణాలు అత్యంత సాహసోపేతంగా, దృఢసంకల్పంతో కృషి చేస్తున్నాయని, ఈ కృషిలో పాల్గొన్న పార్టీ శ్రేణులకు, పీ.ఎల్.జీ.ఏ. బలగాలకు, ప్రజా నిర్మాణాల కార్యకర్తలకు, అన్ని రంగాల నాయకులకు, విప్లవ ప్రజానీకానికి, విప్లవ శ్రేయోభిలాషులకు మన కేంద్రకమిటీ విప్లవాభినందనలు తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ సంవత్సరకాలంలో నూతన ప్రజాస్వామిక విప్లవ లక్ష్య సాధన కోసం కృషి చేస్తూ, కగార్ యుద్ధాన్ని ప్రతిఘటిస్తూ పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజు (నంబాల కేశవరావు), కేంద్రకమిటీ సభ్యులు కామ్రేడ్స్ చలపతి, వివేక్, ఉదయ్ లు, రాష్ట్రకమిటీ కామ్రేడ్స్ శర్మ (జగ్జీత్ సింగ్ సోహల్), గౌతం, మధు (సజ్జా వెంకట నాగేశ్వరరావు), జయ, రూపేష్, నీతి, కార్తిక్, చైతే, గుడ్డు, సత్యం, అలోక్, పాపన్న, మధు (ఏగోళపు మల్లయ్య), భాస్కర్, జగన్, అరుణ, విజయ్ లు అమరులయ్యారు. ఇదే కాలంలో జిల్లాకమిటీ/కంపెనీ పార్టీ కమిటీ కామ్రేడ్స్ 26 మంది, ఏరియా కమిటీ/ప్లాటూన్ పార్టీ కమిటీ కామ్రేడ్స్ 86 మంది, పార్టీ, పీఎల్.జీ.ఏ. సభ్యులు 152 మంది, స్థానిక నిర్మాణాల సభ్యులు, విప్లవ ప్రజలు 38 మంది, వివరాలు తెలియని కామ్రేడ్స్ 43 మంది వున్నారు. మొత్తం 366 మంది కామ్రేడ్స్ అమరులయ్యారని, ఫిలిప్పీన్స్ కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమి టీ సభ్యుడు, నేషనల్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఆఫ్ ఫిలిప్పీన్స్ నాయకుడు కామ్రేడ్ లూయి జలందానీ జూన్ 7న 90 ఏళ్ల వయసులో అనారోగ్యంతో అమరుడయ్యాడని, ఈ సంవత్సరకాలంలో ప్రపంచ విప్లవంలో భాగంగా వివిధ దేశాల్లో కొద్దిమంది విప్లవ నాయకులు, సభ్యులు అమరులయ్యారని, ఈ అమరులందరికీ కేంద్రకమిటీ వినమ్రంగా శ్రద్ధాంజలి ఘటిస్తున్నదని తెలిపారు. అమరుల ఆశయ సాధనకు దృడ సంకల్పంతో కృషి చేస్తామని వెల్లడించారు. సామ్రాజ్యవాదాన్ని, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ వర్గాన్ని, భూస్వామ్య వర్గాన్ని అధికారం నుండి కూలదోయడం ద్వారా దేశంలో దోపిడి, పీడనలు లేని నూతన ప్రజాస్వామిక వ్యవస్థను, సోషలిజాన్ని నెలకొల్పడం కోసం సాగుతున్న నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగస్వా ములు కావాల్సిందిగా అశేష ప్రజానీకానికి పిలుపునిస్తు న్నామని పేర్కొన్నారు. అదేవిధంగా.. మన పార్టీని, విప్లవోద్యమాన్ని నిర్మూలించే దుష్టలక్ష్యం తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ఖీఆపరేషన్ కగార్‌ఖి విప్లవ ప్రతిఘాతక యుద్ధాన్ని తిప్పికొడుదాం....ప్రజాపునాదిని, స్వీయాత్మక శక్తులను పెంచుకుంటూ పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ప్రజా నిర్మాణాలను/ ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం.

### నష్టాలను నివారించుకుందాం....

లొంగుబాట్లను, విప్లవ ద్రోహాన్ని వ్యతిరేకిద్దాం. పీడిత ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు దృఢంగా పోరాడుదాం....శత్రువుకు అభేద్యంగా పార్టీని తీర్చిదిద్దుకుందాం. నిరంతరం పెంపొందే ప్రజాపునాదిపై ఆధారపడి శక్తిమేరకు గెరిల్లాయుద్ధాన్ని కొనసాగిద్దాం. సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యతిరేక వర్గపోరాటాన్ని తీవ్రతరం చేద్దాం.. బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడుదాం...మార్క్సిజం లెనినిజంమావోయిజం వర్ధిల్లాలి...భారత నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి...ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం (పీ.ఎల్.జీ.ఏ.) వర్ధిల్లాలి.... అంటూ నినాదాలు లిఖించారు.



21 నుండి 27 వరకు దేశవ్యాప్తంగా విప్లవ స్ఫూర్తితో నిర్వహించండి.

పార్టీని, పీ.ఎల్.జీ.ఏ.ను, ఐక్యసంఘటనను, విప్లవోద్యమాన్ని కాపాడుకుందాం.

విప్లవ ప్రతిఘాతక 'కగార్' యుద్ధాన్ని విఫలం చేసేందుకు విశాల ప్రజారాశులను వర్గపోరాటంలో, గెరిల్లాయుద్ధంలో సమీకరిద్దాం.

శత్రువుకు అభేద్యంగా పార్టీని తీర్చిదిద్దుకుందాం.

విప్లవోద్యమ వెనకంజ స్థితిని అధిగమించే సమర్థతలను పెంచుకుందాం.

ప్రియమైన కామ్రేడ్స్, ప్రజలారా!



కాంగ్రెస్ హయాంలోనే

# ఇందిరమ్మ ఇండ్లు

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

రాష్ట్ర కార్మిక ఉపాధి, శిక్షణ, కర్మగారములు గనుల భూగర్భ జలముల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి

**సిరిసిల్ల టౌన్, ప్రభాత వార్త:**

ప్రజలు ఓటు ద్వారా మిమ్మల్ని ఇంట్లో కూర్చోబెట్టే విధంగా తీర్మానం చేశారని, కేవలం కమిషన్లు దోచుకోవడం కోసమే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టడం జరిగిందని రాష్ట్ర కార్మిక ఉపాధి శిక్షణ కర్మాగారములు గనుల భూగర్భ జలముల శాఖామంత్రి గడ్డం వివేక్ అన్నారు. బుధవారం సకల జనుల సన్మాన కార్యక్రమం లో మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామికి హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి, చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రాణహిత చేవెళ్ల స్కీం లో డ్రింకింగ్ వాటర్ కోసం మేము గతంలోనే 11 వేల కోట్లు ఖర్చు పెట్టడం జరిగిందని ఇంకా 24 వేల కోట్లు ఖర్చు చేస్తే ప్రాజెక్టులన్ని కూడా పూర్తి అయ్యేవని మంత్రి తెలిపారు. కేవలం 20 టిఎంసి నీళ్లు సిటీకి అవసరం ఉండగా. కెసిఆర్ ఫామ్ హౌస్ కి గుండ్ల పోచమ్మకి తీసుకపోవడానికి కోసమే 50 టీఎంసీ ల మల్లన్న సాగర్ ప్రాజెక్టుని కట్టారని అన్నారు. సిరిసిల్ల లో జౌళి శాఖ కార్మికులను న్యాయం చేస్తానని అండగా ఉంటానని అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్టం కోసం పార్లమెంట్‌లో కాక స్ఫూర్తితోనే కొట్లాడడం జరిగిందన్నా రు. పదేళ్ల బిఆర్ఎస్ హయాంలో ప్రజల గురించి మర్చిపోయారు కేవలం కుటుంబ అవినీతి పాలన జరిగిందన్నారు. సిరిసిల్లలో ఇసుక (సాండ్) మాఫియాతో దళితులు చనిపోయారు అన్నారు. గత కాంగ్రెస్ లో ఇందిమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని, మళ్ళీ కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇళ్ళు నిరుపేదలకు అందడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం వచ్చిన తర్వాతకొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. కల్వకుంట్ల కుటుంబం ఖజానా ఖాళీ చేయడం జరిగిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లను అడ్వాన్స్ టెక్నాలజీ తో ఏర్పాటు చేస్తున్నామన్నారు. వచ్చే రెండేళ్లలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. కేటీఆర్ కనీసం అవగాహన లేకుండా ప్రజలను మభ్య పెట్టేందుకు మాట్లాడుతున్నారన్నారు. కెసిఆర్ హయాంలో అవినీతి అంటే వారి కుటుంబ సభ్యులే అని కేటీఆర్ స్వంత చెల్లె కవిత చెబుతుంది అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, కాంగ్రెస్ సిరిసిల్ల ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, రాగుల రాములు, గడ్డం నరసయ్య, పట్టణ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, కత్తెర దేవదాస్, ఆకునూరి బాలరాజ్, రాగుల జగన్, కామణి వనిత, చంద్రకళ, బొప్ప దేవయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్లెడ గ్రామంలో నాలుగు కుటుంబాల కుల బహిష్కరణ

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త** జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామంలో తేదీ 2025 సెప్టెంబర్ 08 సోమవారం రోజున ఎస్సీ కాలనీ లో వినాయక నిమజ్జనం సందర్భంగా భక్తితో దేవునికి కొబ్బరికాయ కొట్టేందుకు వచ్చిన అరుణ్ గంగ లచ్చయ్య అంజి సూర్యవంశీ లను 1116 చందా ఇచ్చిన తర్వాతేనే కొబ్బరికాయ కొట్టాలని కుల పెద్దలు తేల్చి చెప్పడంతో అది కాస్త వివాదంగా మారింది ఆర్థికంగా చెందా కట్టే స్థితిలో లేమని ఆ చెప్పిన ఆ కుటుంబాలను గణేష్ చందా ఇవ్వలేదని సాకు చూపుతూ నాలుగు కుటుంబాలను కులం నుండి బహిష్కరించారు కుల సంఘం లోని కొంత మంది పెద్ద మనుషులు ఏకపక్షంగా ఈ నాలుగు కుటుంబాలను టార్గెట్ చేసి బహిష్కరించి ఈ



దారుణానికి పాల్పడ్డారు ఈ బహిష్కరించిన ఈ నాలుగు కుటుంబ సభ్యులతో గ్రామంలో ఎవరు మాట్లాడిన వాళ్ల ఇంటికి వెళ్లిన 25000 రూపాయలను జరిమానా విధించడం జరుగుతుందని చాటింపు వేశారు ఇందులో ఒక కుటుంబ సభ్యుడు ఉపాధి నిమిత్తం దుబాయ్ కి వెళ్లగా అక్కడ ఉన్నా అతని కూడా ఇప్పుడు ఇక్కడ కుల బహిష్కరణ చేయడం అనేది కోస మెరుపు బాధితులు గ్రామంలో తమ పరువు పోతుందని కుల పెద్ద మనుషుల బ్రతిమిలాడిన కనికరం చూపలేదని తమకు తగిన న్యాయం చేయాలని వేడుకుంటూ బుధవారం రోజున జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది

# సింగరేణి యాజమాన్య చర్యలను కార్మికులు తిప్పికొట్టాలి

## సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్

గోదావరిఖని, ప్రభాతవార్త:

సొంతిల్లు అమలు కోసం సిఐటియు నిర్వహిస్తున్న బ్యాలెట్ అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్న సింగరేణి యాజమాన్య చర్యలను కార్మికులు తిప్పికొట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ పిలుపునిచ్చారు. గోదావరిఖనిలోని సిఐటియు కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశానికి వచ్చిన సందర్భంగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) సింగరేణి కార్మికుల సొంతిల్లు అమలు కోసం సెప్టెంబర్ 11, 12 తేదీలలో సింగరేణి వ్యాప్తంగా ప్రజాస్వామ్య బద్ధంగా సీక్రెట్ బ్యాలెట్ ద్వారా అభిప్రాయ సేకరణ జరుగుతున్న సందర్భంగా బ్యాలెట్ నమూనా, బ్యాలెట్ బాక్స్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సింగరేణి కార్మికుల చిరకాల కోరిక సొంతిల్లు అమలు కోసం కార్మిక అభిప్రాయ సేకరణ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి, సింగరేణి యాజమాన్యానికి కార్మికుల సొంతిల్లు కోరికను తెలియజేసేందుకు బ్యాలెట్ ద్వారా



ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహిస్తుంటే సింగరేణి యాజమాన్యం కుట్రపూరితంగా అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తుందన్నారు. ఇలాంటి చర్యలను కార్మిక వర్గం తిప్పి కొట్టి పెద్ద సంఖ్యలో తమ అభిప్రాయాన్ని బ్యాలెట్ ద్వారా వ్యక్తం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పెద్దపల్లి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేల్పుల కుమారస్వామి, ఎరవెల్లి ముత్యంరావు, ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, ఎం.రామాచారి, మెండె శ్రీనివాస్, గద్దం జ్యోతి, దొమ్మేటి కొమురయ్య, సిపల్లి రవీందర్, తాండ్ర అంజయ్య, ఆసరి మహేష్, ఆరెపల్లి రాజమౌళి తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్‌తో సంబంధాలన్నింటిని భారత ప్రభుత్వం రద్దు చేసుకోవాలి




గోదావరిఖని ఫైలాన్ చౌరస్తాలో ప్లకార్డులతో నిరసన

గోదావరిఖని, ప్రభాతవార్త:

ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలేల్ స్మా ట్రిక్ భారత దేశ పర్యటనను వ్యతిరేకించాలని ఐఎఫ్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఐ.కృష్ణ, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి ఈ.నరేష్ అన్నారు. గోదావరిఖని ఫైలాన్ చౌరస్తాలో ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజాలెల్ స్మో ట్రిక్ భారతదేశ పర్యటనను వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి బెజలెల్ స్మోట్రిచ్ సెప్టెంబర్ 8 నుండి 10 వరకు భారతదేశాన్ని సందర్శించారని తెలిపారు. ఇజ్రాయెల్ గాజాలో మారణహోమం కొనసాగిస్తున్నప్పటికీ గాజా, వెస్ట్ బ్యాంక్‌లో పాలస్తీనియన్లపై దాడులను తీవ్రతరం చేస్తున్నప్పటికీ, ద్వైపాక్షి క పెట్టుబడి ఒప్పందం, స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సిద్ధం కావాలని భారత ప్రభుత్వం ఇజ్రాయెల్ మంత్రిని ఆహ్వానించిందని అన్నారు. ఈ సందర్భనను సిపిఐ (ఎంఎల్) న్యూడెమొక్రసీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గాజాలో తక్షణమే శాశ్వత కాల్పుల విరమణ ప్రకటించాలని, గాజాలో మారణ హోమానికి కారణమైన ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు, ఇతర ఇజ్రాయెల్ అధికారులపై విచారణ చేపట్టాలన్నారు. భారత ప్రభుత్వం మారణహోమం చేస్తున్న ఇజ్రాయెల్ ప్రభుత్వంతో అన్ని సంబంధాలను రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఎం.దుర్గయ్య, జి.మల్లేశం, ఎం.కొమరయ్య, కే.ధర్మేందర్, సదానందం, ఈదునూరి బాబు, ప్రేమ్ కుమార్, తిరుపతి, శ్రీనివాస్, పోచం తదితరులున్నారు.

# బీఎస్పీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు పని చేయాలి

## -పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య



పెద్దపల్లి, ప్రభాతవార్త:

బీఎస్పీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు పని చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షులు ఇరుకుల్ల రాజనర్సయ్య పిలుపునిచ్చారు. బీఎస్పీ జిల్లా స్థాయి సమీక్ష బుధవారం పార్టీ కార్యాలయంలో జరిగింది. పార్టీ నిర్మాణ పని విధానం, సెక్టార్, బూత్ స్థాయి కమిటీల ఏర్పాటు కోసం నాయకులు నియోజక వర్గాల వారీగా కార్యాచరణ రూపొందించి పార్టీని బలోపేతం చేయాలని అన్నారు. అనంతరం చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. భూస్వాముల, దొరల ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడిన పోరాట యోధు రాలు చాకలి ఐలమ్మ స్ఫూర్తితో బహుజన రాజ్యాధికార వెట్టపు అడుగులు వేయాలని సూచించారు. రైతులకు యూరియా అందించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు నర్ర గోపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కాంపెల్లి బాబు, మంథని అసెంబ్లీ ఇంచార్జి జనగామ రవికుమార్, పెద్దపల్లి అసెంబ్లీ అధ్యక్షుడు బొంకూరి దుర్గయ్య, రామగుండం అసెంబ్లీ అధ్యక్షుడు జనగామ లింగయ్య, ప్రధాన కార్యదర్శులు మారెపెల్లి రవికుమార్, సాతురి అనిల్, నాయకులు బోయిని, ఇరుగురాల సదానందం, కోటపర్తి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు అలాగే కొలను రైల్వే గేటు వద్ద ఏఎంసీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధురాలు, భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం, బాంఛన్ కాల్ మొక్కుతా అనే రోజులు పోవాలని నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన నిప్పుకనిక, దీరవనిత నేటి సమాజానికి స్ఫూర్తి అయిన మన తల్లి చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి ని ఘనంగా జరుపుకొని ఘన నివాళులు అర్పించారు ప్రతి ఒక్క వ్యక్తి వారిని స్మరించుకోవాలని వారన్నారు ఈ కార్యక్రమం లో హిందూ వాహిని మండల అధ్యక్షులు శాతల్ల కుమార్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మెరుగు సారంగం తీర్థల కుమార్ కందుల శ్రీనివాస్ శ్రీహరి శ్రీనివాస రెడ్డి, హరీష్, రాజు, గాజుల శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా వచ్చిన మేనేజర్ కు సన్మానం

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో ని తెలంగాణ గ్రామీణ బ్యాంకు కు నూతనంగా వచ్చిన మేనేజర్ ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిం చిన మార్క సతీష్ గౌడ్ ఈ కార్యక్రమంలో బొంగోని సమ్మయ్య గౌడ్, రేగుల మహేందర్, తుడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

# నేరాలు-దారుణాలు

## చెరువులో పడి వృద్ధురాలు మృతి

గంభీరావుపేట,ప్రభాతవార్త:

మానసిక పరిస్థితి సరిగా లేక వృద్ధురాలు చెరువులో పడి మృతి చెందింది. గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మారబోయిన మల్లవ్వ(68) వృద్ధురాలు మంగళవారం సాయంత్రం ఇంటి నుంచి బయటకు వెళ్లి రాత్రి స్థానిక సమాజ్ చెరువులో శవమై తేలింది. గత కొంతకాలంగా మానసిక పరిస్థితి సరిగా లేకపోవడం కరీంనగర్ ప్రశాంతి హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుంటుంది. తన తల్లి ఆరోగ్యం అనుకూలించక మానసిక స్థితి సరిగా లేకపోవడంతో చెరుల్ పడి మృతి చెందినట్లు కుమారుడు మారబోయిన సాయిలు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. చెరువులో పడి ఊపిరి ఆడక మృతి చెందినట్లు తన తల్లి మృతి పై ఎవరిపై ఎలాంటి అనుమానాలు లేవని ఫిర్యాదు లో పేర్కొన్నారు. శవాన్ని పోస్టుమార్టంకై ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.

## వృద్ధురాలి మెడలో నగలు ఎత్తుకెళ్లిన దొంగలు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ పోరండ్ల గ్రామంలో బుధ వారం రోజున మధ్యాహ్న సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు వృద్ధురాలి మెడలో నుంచి రెండు తులాల బంగారు నగలను ఎ త్తుకెళ్లినట్టు వృద్ధురాలి కొడుకు గొల్లపెల్లి లింగయ్య జగిత్యాల రూరల్ పోలీసులకు సమాచారం అందిం చాడు. ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు గుర్తు_తెలి యని వ్యక్తుల్లో ఒక యువకుడు వాహనంపై కూర్చొని ఉండగా మరో యువకుడు వృద్ధురాలి వద్దకు వెళ్లి ఆమెతో మాటలు కలిపి మెడలో ఉన్న నగలను ఎత్తుకెళ్లి పోయారు ఈ దృశ్యాలు స్థానికంగా సమీపంలో ఉన్న సీసీ కెమెరాలలో రికార్డయింది ఎవరైనా ఆ వ్యక్తులను గుర్తించినచో జగిత్యాల రూరల్ ఎస్సై 8712656822 జగిత్యాల రూరల్ సిసి 8712524499 నెంబర్లకు సమాచారం ఇవ్వాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంటాయని పోలీసులు తెలిపారు.

## పోలీసులను ఆశ్రయించిన వృద్ధ దంపతులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్లో కొడుకు కోడలు పట్టించుకోవడం లేదంటూ వృద్ధ దంపతులు పోలీసులను ఆశ్రయించారు వృద్ధాప్యంలో అండగా ఉండాల్సిన కొడుకు కనీసం తిండి కూడా పెట్టడం లేదంటూ వాపోయారు వివరాలు ఇలా ఉన్నాయి జగిత్యాల రూరల్ మోతే గ్రామానికి చెందిన బొల్లె భూమయ్య దంపతులకు ఇద్దరు కుమారులు కాగా వారిలో చిన్న కొడుకు గతంలోనే చనిపోగా పెద్ద కొడుకు పట్టించుకోవడంలేదని ఎంతో కష్టపడి ఆరు ఎకరాల భూమి సంపాదించి ఇస్తే వృద్ధాప్యంలో కనీసం పట్టించుకునే వారు లేకుండా పోయారని కన్నీటి పర్యంతం అయ్యారు రెండు నెలలుగా అన్నం పెట్టకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కాటికి దగ్గరవుతున్నాం ఉన్నన్ని రోజులు బుక్కెడు అన్నం పెట్టేలా చూడండి అంటూ పోలీసులను ఆశ్రయించడంతో స్పందించిన పోలీసులు కొడుకును పిలిపించి మాట్లాడతామని హామీ ఇచ్చారు

## కళ్యాణి స్కూల్ ఆవరణలో చాకలి ఐలమ్మ వర్ధంతి

బుగ్గారం ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో శ్రీ కళ్యాణి టెక్నో స్కూల్ లోచాకలి ఐలమ్మ గారి వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి ఉపాధ్యాయులు నివాళులర్పించారు పిల్లలను ఉద్దేశించి ఉపాధ్యాయులు మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవం, ధైర్యం, పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవ నారి చాకలి ఐలమ్మ భూస్వాముల అణిచివేతకు దూరొడ్డి, రైతుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆమె వీరోచిత గాథ ఎప్పటికీ మరువలేనిదని సమానత్వం, న్యాయం కోసం పోరాడిన అరుదైన యోధురాలని ఆమె జీవితం నేటి తరానికి ఆదర్శమని సమాజంలో సమానత్వం నెలకొల్పడం, బలహీన వర్గాల కోసం ఐలమ్మ గారి పోరాటం మనకు ఎల్లప్పుడూ ప్రేరణనిస్తుంది" అని చాకలి ఐలమ్మ గారి ఆత్మస్ఫూర్తి తరతరాలకు వెలుగునిచ్చే జ్యోతి కావాలని పిల్లలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న బిఆర్ఎస్ నాయకులు

**తెలంగాణలో ప్రజలు ఎవరు కూడా బీఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదు. చల్మెడ లక్ష్మీనరసింహారావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఉమ్మడి మేడిపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**భీమారంమేడిపల్లి ప్రభాతవార్త** : నియోజకవర్గ అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారని, తెలంగాణలో ప్రజలు ఎవరు కూడా బీఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితి లేదని, వేములవాడ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చల్మెడ లక్ష్మీ నరసింహారావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఉమ్మడి మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. భీమారం మండల కేంద్రంలో బుధవారం రోజున ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ బిసి బిడ్డ స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేకనే అర్థం పర్థం లేని మాటలు మాట్లాడడం రాజకీయ ఉనికికోసం తప్ప మరేమీ లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన ఏర్పడ్డ తర్వాత ఒక్కొక్కటిగా ఓ వైపు అభివృద్ధి, ఓ వైపు సంక్షేమం రెండు కూడా చేసుకుంటూ ముందుకు సాగుతున్న తరుణంలో ప్రభుత్వం పై విమర్శలు చేయడాన్ని తప్పుపట్టారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం గానీ, పాలకులు గానీ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని పది సంవత్సరాలు పాలించిన అభివృద్ధి మాత్రం శూన్యమని, పైగా రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత మీకే దక్కిందని విమర్శించారు. గతలో మీ ఎమ్మెల్యే ప్రజలకు ఏడు సముద్రాల అవతల ఉండే జర్మనీ బాబు, ఇప్పుడున్న నియోజకవర్గ ఇన్చార్జ్ గా సాగుతున్న చల్మెడ లక్ష్మీనరసింహారావు పరిస్థితి కూడా అలాగే ఉందని అన్నారు. కనీసం నియోజకవర్గం లోని ప్రజల సమస్యలు తెలువని మీరు కూడా మా ప్రజా నాయకుడు ఆది శ్రీనివాస్ పై అనుచిత వ్యాక్యలు చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఆయన రాజకీయ జీవితంలో ఓడిన గెలిచిన అనునిత్యం ప్రజా సమస్యలపై పోరా డుతూ, ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ, ప్రజలతో మామేకమై ఉంటూ పార్టీలకతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో ముందుకు నడిపిస్తున్న మా నాయకుడు ఆది శ్రీనివాస్ అని గుర్తు చేశారు. ఆది శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 20 నెలల్లో మీరు చేయని పనుల్ని చేసి చూపిస్తున్నాడన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఏనాడైనా బడుగు, బలహీన వర్గాల ప్రజల్ని పట్టించుకున్న పాపాన పోయారా అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల మేరకు 6 గ్యారెంటీలు పేద ప్రజలకు ఉపయోగపడుతున్న సందర్భం స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. కలికోట సూరమ్మ ప్రాజెక్టు పనులు చరవేగంగా నడుస్తున్నాయని, మోత్కురావుపేట్‌చందుర్తి రోడ్డు పనులు టెండర్లు పూర్తి అయ్యాయని, పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. దానిపై చిత్తశుద్ధితో ఉన్నామని, వాటి గురించి మాట్లాడే నైతిక హక్కులను మీరు ఎప్పుడో కోల్పోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## శివం రోడ్డు గా మార్చాలంటూ వినతి

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



భగవాన్ శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ కోరుట్ల, మేనేజింగ్ ట్రస్టీ చింత అశోక్, కోశాధికారి గుండేటి ఆనంద్, ప్రచార కార్యదర్శి చింత రూపలత ట్రస్టీస్ బోర్డు తీర్మానతో, ఏకలవ్య నగర్ ద్వారా కోరుట్ల లోని శ్రీ సత్య సాయి బాబా మందిరం కు పోవు రోడ్డును" శివం రోడ్డుగ "నామకరణం చేయుటకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు వినతి పత్రం అందజేశారు. వారి అభ్యర్ధన మేరకు సానుకూలంగా స్పందించిన జువ్వాడి నర్సింగారావుకు కృతజ్ఞతలు తెలిపారు .

## స్కాచ్ గోల్డ్ పురస్కారం అందుకున్న కోరుట్ల వాసి

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త మంచాల జగన్ రోజారమణి కుమారుడు మంచాల విశాల్ రూపొందించిన అధునాతన సాంకేతిక పౌర సేవ వ్యవస్థ కి ప్రతిష్టాత్మక స్కాచ్ గోల్డ్ పురస్కారం అందుకున్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ని ఉపయోగించుకొని తెలంగాణ లోని 72 పురపాలక సంఘాలలో జవాబుదారీతనం, పారదర్శకత ను పెంపొందించడానికి పురపాలక సంచాలకుల చొరవతో సిటిజెన్ సర్వీసెస్ మానిటరింగ్ సిస్టమ్ రూపొందించబడింది. ఈ పద్ధతుల ద్వారా పుర పాలక సంఘాల యొక్క సేవలు, పౌరులు ఎదురుకొనే నిత్య సమస్యలను తరగతిన, నిర్దిష్టమైన కాల పరిమితి తో ప్రజలకు మెరుగైన సేవలు అందించబడును. ఈ నూతన విధానం ద్వారా ఇప్పటి వరకు దాదాపు 28000ల సేవలను ప్రజలకు అందించడమైనది. ఈ నూతన విధానాన్ని జాతీయ స్థాయి లో గుర్తించి, ప్రతిష్టాత్మక స్కాచ్ స్మార్ట్ సిటీ 2017 విభాగం నందు, ఖిగోల్డ్‌ఖి అవార్డ్ ను డాక్టర్ టీకే. శ్రీదేవీ, సంచాలకులు పురపరిపాలన శాఖ, తెలంగాణ బుధవారం న్యూ ఢిల్లీ లోని కన్స్టిట్యూషల్ క్లబ్ ఆఫ్ ఇండియా లో జరిగిన 49 వ ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డుల ప్రదానోత్సవం లో స్కాచ్ గ్రూప్ చైర్మన్ సమీర్ కొచ్చార్ ప్రదానం చేశారు.దేశ స్థాయిలో అత్యుత్తమ 5 స్మార్ట్ సిటీ సాంకేతిక వ్యవస్థలలో ఒకటి గా గుర్తింపు లభించింది. ఈ సందర్భంగావిశాల్ కు తెలంగాణ రాష్ట్ర పుర పాలక సంచాలకులు డాక్టర్ టికె. శ్రీదేవి అభినందనలు తెలిపారు.

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపిన బంగారు దీపక్

**భీమారం/ మేడిపల్లి, ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి మరమ్మతులు చేయాలని జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ డిమాండ్ చేసిన వార్తను ఆగస్టు 14 వ తేదీన పత్రికలలో వార్త ప్రచురించగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ స్పందించారని, ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నారని బంగారు దీపక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తల్లి ప్రతిమ మన గౌరవానికి పత్రిక ఇది మన చరిత్ర తెలంగాణ ఆవిర్భానికి గుర్తు ఇంకా ఎక్కడైనా ఇలాంటి విగ్రహాలు దెబ్బతిన్న తక్షణమే మరమ్మత్తులు చేయించడం ప్రజాప్రతినిధులే కాక ప్రతి ఒక్కరి పౌరుని బాధ్యతగా పంచుకోవాలని మన సాంస్కృతిని కాపాడుకోవడం మనందరి ధర్మం రాష్ట్రంలో ఎక్కడైనా మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలిసి మరమ్మత్తులు చేపించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలిసే విధంగా సహకరించిన పత్రిక మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## ఐలమ్మ ఆశయాలను కొనసాగిద్దాం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీర వనిత చాకలి ఐలమ్మ అని ఆమె ఆశయాలను కొనసాగిద్దామని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నర్సింగారావు అన్నారు. పట్టణంలోని ఝాన్సీ రోడ్ మూల మార్పు వద్ద గల చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మున్సిపల్ పక్షాన బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆమె విగ్రహానికి మున్సిపల్ కమిషనర్ రవీందర్ తో పాటు మాజీ ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం, పేద ప్రజల విముక్తి కోసం రైతాంగ పోరాటం చేశారని కొనియాడారు. అలాగే సిపిఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నాయకులు సుతారి రాములు, చిన్న విశ్వనాథం ఆధ్వర్యంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆమె బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు తిరుమల గంగాధర్, అన్నం అనిల్ శీలం వేణు, ఆడేపు మధు, నాయకులు రజక సంఘ నాయకులు నిమ్మల వెంకట నరసయ్య, నారాయణ, శంకర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, అంజయ్య, గంగాధర్, కాంగ్రెస్ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ యజమానుల కార్యవర్గం ఎన్నిక

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:**

ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్ పేట ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు.అధ్యక్షుడుగా ఉత్కం పర్శరాంగౌడ్, ఉపాధ్యక్షుడుగా మామిడి శ్రీనివాస్ పటేల్, కోశాధికారిగా పెంకాసు రమేష్ ముదిరాజ్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.



## సింగరేణిలో చరిత్ర కలిగిన యూనియన్ ఎఐటియుసి

**ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లాగౌడ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త**

సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని ఏరియా వర్క్ షాప్‌లో పనిచేస్తున్న కార్మికులు, ఉద్యోగులు ఎఐటియుసిలో చేరారు. బుధవారం ఎఐటియుసి ఏరియా వర్క్ షాప్ డిపార్ట్మెంట్ కార్యదర్శి బలుసు రవి ఆధ్వర్యంలో జరిగిన చేరికల కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరేల్లి పోషంలు పాల్గొని వారికి కండువాలు కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ సింగరేణిలో ఎఐటియుసి యూనియన్ చరిత్ర కలిగిన యూనియన్ అని, కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఎఐటియుసి మాత్రమేనని వారు పేర్కొన్నారు. కొన్ని యూనియన్‌లు, మా వ్యతిరేకులు ఎఐటియుసి కార్మికులకు చేసిన సేవలను ఓర్వలేక మారుపేర్లు, విజిలెన్స్ కేసుల బాధితుల సమస్యను అడ్డం పెట్టుకొని ఎఐటియుసి ఆఫీస్ ముందు ధర్నాలు చేయించి పబ్బం గడుపుకుంటున్నారని వారు ఆరోపించారు. కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న పాలక ప్రభుత్వ యూనియన్‌లకు వ్యతిరేకంగా పోరాటాలు చేయకుండా నిరంతరం కార్మిక వర్గ శ్రేయస్సు కోసం కృషి చేస్తున్న ఎఐటియుసిపై అనవసరపు విమర్శలు చేయడం మానుకోవాలని వారు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు దొంత సాయన్న, బి.శ్రీరాములు, గుర్రం ప్రభుదాస్, దాసరి అనిల్, ఊరడి అంజయ్య, నక్క రాజాలు, దాసరి శ్రీనివాస్, అటికేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటికీ మార్గదర్శకం

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను మండల రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు, సభ్యులు ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ఆయా పార్టీల నాయకులు హాజరై మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటంలో సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన యోధురాలు అని గుర్తు చేశారు. ఆమె పోరాటం కేవలం ఒక రైతాంగ ఉద్యమమే కాకుండా, మహిళా సాధికారతకు పునాది అని స్పష్టం చేశారు. నేటి తరానికి ఐలమ్మ ఆవేశం, ఆత్మవిశ్వాసం, త్యాగస్ఫూర్తి ఆదర్శమని, సమాజంలోని అన్యాయాలపై పోరాడేందుకు ఆమె జీవితం దిశానిర్దేశం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ మహిపాల్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, భాజపా సీనియర్ నాయకులు నర్సింహరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేశ్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి ప్రసాద్, నాయకులు తిరుపతి రెడ్డి, చందు, వినోద్ రెడ్డి, స్వామి, రజక సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, శంకర్, తిరుపతి, రాజేశం, రాకేశ్, స్థానిక ప్రజలు పాల్గొని ఐలమ్మ స్ఫూర్తిని స్మరించుకున్నారు.

## హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ని కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మాజీ మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ , ఎల్ హెచ్ఎండిఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్ ని, నానకరం గూడా లోని హెచ్జిసిఎల్ కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన నార్త్ సైడ్ రీజనల్ రింగ్ రోడ్ ప్రాజెక్టుపై ముఖ్యమైన చర్చలు నిర్వహించారు. కరీంనగర్ ప్రాంత అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ, రవాణా సౌకర్యాలు, పెట్టుబడులు మరియు భవిష్యత్ అభివృద్ధి అవకాశాలపై విస్తృతంగా మాట్లాడారు. ఈ సమావేశం ద్వారా కరీంనగర్ ప్రాంతానికి అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి, త్వరితగతిన పనులను ప్రారంభించేందుకు సంయుక్తంగా చర్యలు చేపట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు.

## ఎయిడ్స్ అంటు వ్యాధి కాదు అంటించుకునే వ్యాధి

. గోదావరిఖని, ప్రభాతవార్త:

గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కెజె కిషన్ ఓజా, ఐసిటిసి కౌన్సెలర్ శంకర్ మాట్లాడారు. హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహనే ఆయుధమని అన్నారు. ఎయిడ్స్ అనేది అంటూ వ్యాధి కాదని అంటించుకునే వ్యాధని తెలుసుకొని బాధితుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని కోరారు. ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులను గుర్తించి వారిని ప్రభుత్వం వారు నిర్వహించే ఐసిటిసిలకు సమాచారం అందించి హెచ్ఐవి, ఎయిడ్స్ పీడితులను కౌన్సెలింగ్‌లో పాల్గొనే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఎయిడ్స్ నివారణపై అవగాహన కల్పించే కొన్ని నినాదాలను విద్యార్థులతో పలికించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎం. నరేష్ వాలంటీర్లకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎ. సాంబశివ రావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, హెల్త్‌కేర్ మెనేజ్మెంట్ విద్యార్థులున్నారు.



## రామ్ చరణ్‌కు 75 వేల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల పట్టణ అరవింద్ నగర్ కి చెందిన శివరాత్రి రామ్ చరణ్ కుడి చేతి శస్త్ర చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ 75000 వేల రూపాయల ఎల్ఓసి అందజేశారు.

## ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో అన్నదానం



గోదావరిఖని, ప్రభాతవార్త.

వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో డైరెక్టర్ గంట సత్తయ్య ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 3 రిటైర్డు జమేదార్ దొడ్డుపల్లి మల్లేష్ భార్య సరోజ 6వ వర్ధంతి సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. దొడ్డుపల్లి సరోజ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కోడైరెక్టర్ల మాధవ రెడ్డి, జాక సత్యనారాయణ తదితరులున్నారు.

## మైన్స్ రెస్క్యూ స్టేషన్‌ను సందర్శించిన జిఎం క్వాలిటీ

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 ఏరియాలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్‌ను జిఎం క్వాలిటీ సుజోయ్ ముజుందార్ బుధవారం సందర్శించారు. బాధ్యతలు స్వీకరించిన మైన్స్ రెస్క్యూ స్టేషన్ సందర్శనకు వచ్చిన ఆయనకు జిఎం రెస్క్యూ కే.శ్రీనివాస్ రెడ్డి, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ ఎస్.మధుసూదన్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఓ ఆర్జీ 2 ఎస్.సంతోష్ కుమార్, ఎఎస్ఓ ఆర్జీ 1 సాయిప్రసాద్, ఎఎస్ఓ ఆర్జీ 3 భాను ప్రసాద్, డిజిఎం క్వాలిటీ సత్యనారాయణ తదితరులున్నారు.

## బాలల హక్కులు, ఆరోగ్యంపై అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త:



పాలకుర్తి కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమగ్ర బాల పథకం (మిషన్ వాత్సల్య), సఖి, హబ్, నాసాముక్త్ భారత్ సంయుక్తంగా బాలల హక్కులు, ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. బాలల పరిరక్షణ అధికారి కనకరాజు మాట్లాడుతూ, బాలలకు విద్య, ఆరోగ్యం, రక్షణ, సమాన అవకాశాల హక్కులు ఉన్నాయని, వీటిని కాపాడటం ద్వారా వారి సంపూర్ణ వికాసం సాధ్యమని తెలిపారు. అలాగే బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, బాలలపై లైంగిక వేధింపులపై అవగాహన కల్పించారు. బాలలు ఎదుర్కొనే సమస్యలకు చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఓ స్వరూప, ఐసిపిఎస్ సోషల్ వర్కర్ శ్రీనివాస్, కోచైల్డ్ హెల్ప్‌లైన్ సూపర్‌వైజర్ సంతోష్ తదితరులున్నారు.

## యాక్షన్ ప్లాన్ విజయవంతం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఎండి ఖాదీర్ పాషా ఆధ్వర్యంలో 100 డేస్ యాక్షన్ ప్లాన్ జూన్ 02 నుండి సెప్టెంబర్ 10 వరకు విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా బుధవారం సిరిసిల్ల పట్టణంలో మున్సిపల్ కార్యాలయం నుంచి బతుకమ్మ ఘాట్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. వంద రోజుల యాక్షన్ ప్లాన్ లో పాల్గొన్న మున్సిపల్ సిబ్బందిని కమిషనర్ అభినందించారు. ఈ యాక్షన్ ప్లాన్ లో నిర్వహించిన కార్యక్రమాలన్నీ నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసే విధానాన్ని ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ నిషేధిత సిరిసిల్ల దిశగా ప్రజల అడుగులు వేసే విధంగా అధికారులు కూడా ప్రధాన పాత్ర పోషించాలని, బట్ట సంచుల ప్రాముఖ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని కమిషనర్ కోరడం జరిగింది.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు కాంగ్రెస్ నేతలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టోనీ మాట్లాడుతూ చాకలి ఐలమ్మగా తెలంగాణ ఉద్యమ కారిణి, వీరవనిత అన్నారు. తొలి భూపోరాటానికి నాంది పలికిన వీరమాత, సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ప్రవీణ్ టోనీ, నాయకులు లింగాల భూపతి, పెద్దూరి తిరుపతి, సుద్దాల శ్రీనివాస్, ఆరేపల్లి బాలు, మైనార్టీ నాయకులు హమీద్, ఎగుర్ల ప్రశాంత్, కిషన్, చెన్న ప్రశాంత్, బండి పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

## వాల్ పోస్టర్ ఆవిష్కరణ

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:



మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల వాల్ పోస్టర్ ను మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ, మాజీ అధ్యక్షుడు ఎండి సలీం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12న జరిగే మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలకు ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రపంచానికి శాంతి సందేశాన్ని అందించిన మహమ్మద్ ప్రవక్త 15 వందల జన్మదిన వేడుకలను తెలిపారు. ఉదయం పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించి మధ్యాహ్నం రెండు గంటలకు శోభయాత్ర సాయంత్రం 6 గంటలకు ప్రముఖ ప్రసంగికులు ముఫ్తి మొయినుద్దీన్ గారిచే మహమ్మద్ ప్రవక్త ప్రవచనములు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సమీ , మాజీ అధ్యక్షుడు సలీం, మౌలానా గని, ప్రధాన కార్యదర్శి రఫీ , షాదాబ్ , అంజద్, అజ్మత్ , తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు

మెట్ పల్లి,ప్రభాతవార్త:అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తామని,కాంగ్రెస్ చేతల ప్రభుత్వం అని,మాటల ప్రభుత్వం కాదని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.మండలంలోని కొనరావుపేట గ్రామంలో నిర్మాణ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను, నూతన గ్రామ పంచాయతీ స్థలంను జువ్వాడి నర్సింగరావు బుధవారం పరిశీలించారు.అనంతరం కోనరావుపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబ సభ్యులను, ఇటీవల మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఈసందర్భంగా అయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్దే ద్యేయంగా పనిచేస్తుందని,ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు.పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి ఇళ్ళు లేని ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం



కు శ్రీకారం చుట్టి, నియోజకవర్గంకు 3500 ఇళ్లను మంజూరు చేసారని కొనియాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం అక్కడక్కడా ఇళ్ళు ఇచ్చి చేతులు దులుపు కున్నారే తప్ప,పేదలను పట్టించుకున్న పాపాన పోలేదు అన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తిపిరెడ్డి అంజిరెడ్డి,కాంగ్రెస్ నాయకులు మారు గంగారెడ్డి,మారు సాయి రెడ్డి, భూమేష్,గంగారెడ్డి,జక్కని పరంధామ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మనగర్‌లో ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మెట్ పల్లి,ప్రభాతవార్త:



వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండలం లోని ఆత్మనగర్ గ్రామంలో రజక యువజన కమిటీ సభ్యులు బుధవారం నివాళులర్పించారు. ఈసందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ చిలివేరి విజయ్ గౌడ్ ,రజక యువజన కమిటీ సభ్యులు అధ్యక్షులు, పెద్దనుషులు బింగిసరపు రాజేందర్, వేములవాడ లింబయ్య,వేములవాడ రోహిత్, దొనకంటి సాగర్, దొనకంటి సురేష్, కల్లూరి దినేష్, వేములవాడ భగత్,వేములవాడ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలంలోని వివి రావు పేట గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి ని పురస్కరించుకొని బుధవారం వేంపల్లి లో స్థానిక చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూ పోరాటానికి నాంది పలికిన మహిళ చైతన్యానికి ప్రతీకగా నిలిచిన చాకలి ఐలమ్మ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని ఆమె చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బీట్ల నరేష్ నాయకులు మచ్చలదశరెడ్డి నూనె వంశీ రజక సంఘ సభ్యులు కండెల నాగేష్ ఆరెల్లి నరేష్ రాగేల్లి రాజేశం గొల్లపల్లి రంజిత్ ఆరెల్లి చిన్న భూమయ్య కండెల చిన్న కాశన్న ఆరేల్లి సంజీవ్. రజక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### -నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



పేద ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష ్యం అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు. బుధవారం పట్టణం లోని జువ్వడి భవన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మేటుపల్లి పట్టణ, మండలాల కు చెందిన లబ్ధిదారులు కు మంజూరైనా ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ పట్టణ,మండలల కు చెందిన 19 మందికి లబ్ధిదారులకు 7.33 లక్షల విలువ గల చెక్కులను పంపిణి చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు పేద ప్రజలు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వేయమని ఆర్థిక ఇబ్బందులతో ఆసుపత్రి లో ఖర్చులు పలైన పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు కొంత మేర ఆర్థికంగా అండగా నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం,మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, యూత్ అధ్యక్షులు జెట్టి లక్ష ్మణ్, కాంగ్రెస్ నాయకులు నూతులు రవీందర్ రెడ్డి, జాఖీర్, లింగారెడ్డి, మహేందర్, భారత్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యం బాగాలేక వృద్ధుడు ఉరివేసుకొని బలవన్మరణం

బుగ్గారం ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం చిన్నాపూర్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది గ్రామానికి చెందిన పరుమల గంగరాజం అను వ్యక్తి గత ఐదు సంవత్సరాలుగా పెరాలసిస్ వ్యాధితో బాధపడుతూ తీవ్ర మనోవేదనకు గురయ్యాడు. బుధవారము ఈరోజు తెల్లవారుజామున తన ఇంటి వద్ద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇట్టి సంఘటనపై మృతుడి పెద్ద కుమారుడు పరుమల రాజశేఖర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టుస్టేషన్ హౌస్ ఆఫీసర్ తెలియజేశారు

## మెట్‌పల్లి వార్త

## గురుకుల పాఠశాలల్లో మెరుగైన విద్య

### - ఆర్డీవో శ్రీనివాస్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:



ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో మెరుగైన విద్యా,వసతి సదుపాయాలకు ప్రభుత్వం చర్యలు చేపట్టడం జరిగిందని,విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా గురుకుల సిబ్బంది చూడాల్సిన అవసరం ఉందని ఆర్డీవో శ్రీనివాస్ అన్నారు. పట్టణంలోని11,12వ వార్డులలో ఉన్న మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల,తెలంగాణ మైనార్టీ సోషల్ వెల్ఫేర్ స్కూల్ అండ్ కాలేజ్ బాయ్స్,మహాత్మ జ్యోతిబాపూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ అండ్ కాలేజ్ బాయ్స్ బీర్పూర్ లను మున్సిపల్ కమిషనర్ మోహన్ తో కలిసి ఆర్డీవో ఎన్ శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.ఇందులో భాగంగా ఫుడ్ మెన,క్లాస్ రూమ్స్, బాత్రూమ్స్,కిచెన్ రూమ్స్,స్టోర్ రూమ్స్,వాటర్ ఫెసిలిటీ, పరిశీలించి,సౌకర్యాల కల్పన గూర్చి ప్రిన్సిపాల్ ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ తిరుపతి,ఎండి జుబేర్, సంతోషి,ముజీబ్,తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం

### -ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి

మెట్ పల్లి,ప్రభాతవార్త:



విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు,శారీరకంగా దృఢంగా ఉంటారని ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి అన్నారు.మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి స్కూల్ గేమ్స్ను మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్ తో కలిసి,ఎంపీడీఓ మహేశ్వర్ రెడ్డి బుధవారం జ్యోతి ప్రజ్వలన, ఒలింపిక్ పతకావిష్కరణ చేసి ప్రారంభించారు.కార్యక్రమంలో భాగంగా క్రీడాకారుల మార్చిఫాస్ట్,ప్రతిజ్ఞ చేయించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుండే క్రీడల పట్ల మక్కువ కలిగివుండి, మండల, జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించిన వారికి విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్స్ వుంటాయని తెలిపారు.ఇందులో భాగంగా పోటీల్లో పాల్గొంటున్న వివిధ గ్రామాల పాఠశాలలకు చెందిన సుమారు 600 మంది క్రీడాకారులకు వెల్లుల్ల గ్రామ ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న మహేశ్వర్ రెడ్డి అరటిపళ్ళు అందించారు. ఈకార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ వెల్లుల్ల ప్రధానోపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,ఎస్ జి ఎఫ్ మండల కన్వీనర్ కొమురయ్య,పంచాయతీ ఈఓ నారాయణ,జ్ఞానేశ్వర్,ఆల్ రౌండర్ గంగాధర్, ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలల వ్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పోరాడిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం నాయకులు అన్నారు. చాకలి ఐలమ్మ వద్ద సందర్భంగా పెద్దపల్లిలోని తిలక్ నగర్‌లో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు బుధవారం పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి రామ్మూర్తి, బొడ్డుపల్లి శ్రీనివాస్, బొడ్డుపల్లి నవీన్, బొడ్డుపల్లి కుమారస్వామి, కంది లక్ష్మీరాజం, పవనూరి లక్ష ్మయ్య, బొడ్డుపల్లి అశోక్, కృష్ణ, బొడ్డుపల్లి సంపత్, ముక్కెర రాజసం, గుడికందుల శ్రీనివాస్, ఎల్లబోదారం మొగిలి, రాచమల్ల సతీష్, ముత్తునూరి మల్లికార్జున్, కొల్లూరి కనకయ్య, రమేష్, నరసయ్య, మున్సిపల్ తాజా కౌన్సిలర్లు భూత గడ్డ సంపత్, తాడూరి శ్రీమన్, దొడ్డుపల్లి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



# చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

### -జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

చాకలి ఐలమ్మ ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన కార్యక్రమం లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పూల మాలలు వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలు అని ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు.తెలంగాణ రైతాంగ సాయుధ ఉద్యమంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారని ,తెలంగాణ పౌరుషాన్ని, పోరాటాన్ని, త్యాగాన్ని భావి తరాలకు అందించి



ఉద్యమ స్ఫూర్తిని చూపిన గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది, రజక సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిరిసిల్ల వార్త

## చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలి



గంభీరావుపేట, ప్రభాతవార్త:

తెలంగాణ రైతాంగ పోరాట వీర వనిత చాకలి ఐలమ్మ ను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆమె ఆశయ సాధనకు కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. రజక సంఘం మండల ప్రధాన కార్యదర్శి గుడెపు రవి ఆధ్వర్యంలో కేజీ టు పీజీ ఆవరణలోని ఐలమ్మ విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఒక మగువ చూపిన తెగువను కొనియాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఉద్యమంలో భూమిక పోషించిన చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమానికి కేడీసీసీబీ చైర్మన్ కొండూరు రవీందర్రావు ముఖ్యఅతిథిగా పాల్గొనగా, కార్యక్రమంలో రజక సంఘం పట్టణ అధ్యక్షులు బాల బూదయ్య, ఉపాధ్యక్షుడు దీటి నరసింహులు, కోశాధికారి రమేష్, ప్రధాన కార్యదర్శి అశోక్, గ్రామ పురోహితులు రావర్ల పార్థసారథి శర్మ, నాయకులు పాపగారి వెంకట స్వామి గౌడ్, గంట అశోక్, రాజు, బండ రమేష్, లింగం యాదవ్ లతోపాటు రజక సంఘ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మండలంలోని పలు గ్రామాలలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు.

## యూరియా కోసం రైతుల పడి గాపులు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



మండలములోని వల్లంపట్ల తో పాటు ఆయా గ్రామాల రైతులు యూరియా కోసం ఉదయాన్నే చెప్పులతో క్యూ లైన్ లో నిరీక్షణ చేస్తున్న ప్రభుత్వానికి కనికరం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.యూరియా కోసం రైతులు రాత్రనకా పగలనకా పడిగాపులు కాస్తున్నారు.వల్లంపట్ల గ్రామంలో ఉన్న రైతు వేదిక వద్ద పెద్ద ఎత్తున ఉదయాన్నే చేరుకొని అది కారులు ఇచ్చే టోకెన్ కోసం నిలబడి విసిగి వేసారిన బస్తాలు మాత్రం ఒకటి రెండు మాత్రమే లభించడముతో ఉన్న దాంట్లో తృప్తి చెందుతున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా కళ్ళు లేని కబోదిలా వ్యవహరిస్తున్న ప్రభుత్వంపై, అధికారులపై రైతులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సరిపడా యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు.

## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాకు మొట్టమొదటిసారిగా విచ్చేసిన రాష్ట్ర కార్మిక ఉపాధి, శిక్షణ, కర్మాగారములు గనుల భూగర్భ జలముల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛమును అంద జేసిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా ఎస్పీ మహేష్ బి గితే శుభాకాంక్షలు తెలిపారు.

## చాకలి ఐలమ్మకు పలువురి నివాళులు



ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

ఇల్లంతకుంట మండల కేంద్రముతో పెద్ద లింగాపూర్ గ్రామంలో చిట్యాల ఐలమ్మ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు ఘన నివాళుల ర్పించారు.ఈ కార్యక్రమంలో రజక సంఘం అధ్యక్షులు శనిగరం కొమురయ్య,రవీందర్, శ్రీనివాస్,గ్రామ తాజా మాజీ సర్పంచ్ గొడిసెల జితేందర్ గౌడ్,గన్నారం నర్సయ్య,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు రమేష్, కనకయ్య,వెంకటి, పరుశురాం, బాలయ్య, బాలు,చందు సాయి మల్లయ్య, చంద్రయ్య,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన కమిటీ ఎన్నిక



తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా సత్తు వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఉపాధ్యక్షుడిగా సతీష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గా ముత్తంగి ప్రతాప్ రెడ్డి,క్యాషియర్ గా ముత్తంగి మధుసూదన్ రెడ్డి లు నియామకమయ్యారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం అధ్యక్షుడు సత్తు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి సంఘం ఐక్యతకు,అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:



తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ అని మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కొనియాడారు.మండల కేంద్రములో వర్ధంతి సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి బుధవారం పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రసమయి బాలకిషన్ మాట్లాడుతూ భూమికోసం, భుక్తికోసం,వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం ప్రజా ఉద్యమాలకు స్ఫూర్తిదాయకం అన్నారు.అనంతరం మండల కేంద్రములో జరిగిన జన్మదిన శుభ కార్యములో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు,మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి,మాజీ ఏఎంసి చైర్మన్ చింతపల్లి వేణురావు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవిందర్ రెడ్డి,ఒగ్గు నర్సయ్య యాదవ్,మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి,గొడుగు తిరుపతి, కేతిరెడ్డి అనసూయ వెంకటనర్సింహారెడ్డి,ఎండి సాదుల్,ఎండి.సలీం,శ్రీనివాస్,సంతోష్ రెడ్డి, వెంకన్న,శంకర్, లింగం,రఘు,ఒరుపుల రాములు,సదువాల సతీష్,దమ్మని మధు పాల్గొన్నారు.

## బియ్యం వితరణ



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:

సిరిసిల్ల పట్టణానికి చెందిన నిరుపేద చేనేత కుటుంబానికి చెందిన దూస రాకేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వార్డు మాజీ కౌన్సిలర్ కల్లూరి రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకటేష్, ఆకుల సత్యనారాయణ, కొక్కుల నర్సయ్య, అడిగోప్పుల దేవ దాస్, దూస ఎల్లప్ప, జగిత్యాల మల్లేశం, సిరిగిరి శేఖర్,గాజెంగి అశోక్, శివరాత్రి రమేష్, గోక లక్ష్మి మ్రరాజం,గుంటుక మునేశ్వర్, గోక సురేష్ మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోటు బుక్ల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త:

మండలంలోని రేపాక జిల్లా పరిషత్ ఉన్నత,ప్రాథమిక పాఠశాల,తాళ్లల్లపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు లైన్స్ క్లబ్ స్మార్ట్ సిటీ కరీంనగర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుధవారం నోటుబుక్కులు, పెన్నులు, పెన్సిళ్లు అందించారు.ఈ సందర్భంగా కార్యదర్శి రొండ్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పైకి రావాలని, తల్లిదండ్రులు ఉపా ధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆయన సూచించారు.ఈ కార్య క్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేవతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు మీసాల లీల,నూనె శ్రీనివాస్ యాదవ్,ఉపాధ్యాయులు మాధవి లత, అబ్రార్ రహ్మద్,వంజ మల్లయ్య, అమరేందర్, శ్రీనివాస్ రెడ్డి,అంగన్ వాడీ టీచర్లు మీసాల హంసలీల, ఇరుమల్ల స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.



## అధునాతన సాంకేతికత వాడుకోవాలి

**ఇల్లంతకుంట,ప్రభాతవార్త:** ఆధునిక సాంకేతికతను ఉపయోగించి వ్యవసాయ సాగు చేయాలని వ్యవసాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. మండలములోని పొత్తూరు గ్రామానికి చెందిన రైతు రొండ్ల కర్నాకర్ రెడ్డి తన పాడి పొలంలో డ్రోన్ సాయంతో కీటకనాశకాలు,ద్రవరూప ఎరువులు పిచికారి చేసి ప్రత్యేకతను వివరించారు. విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.డ్రోన్ ఉపయోగం గూర్చి వివరించారు.ఈ ప్రద ర్శనలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు దివ్య, వసుంధర, తరుణి,అక్షిత, శ్రేయ,పూజిత పాల్గొన్నారు.



# రైతాంగ పోరాటంలో వీర వనిత..పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

## -జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందినదని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌లో బుధవారం జిల్లా బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్, అదనపు కలెక్టర్ బిఎస్ లత పాల్గొని, వీరనారి చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ, వీరనారి చాకలి ఐలమ్మ తెలంగాణ రైతాంగ పోరాటంలో వీరవనితగా గుర్తింపు పొందిందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మ త్యాగాలను స్మరిస్తూ, ప్రభుత్వం ఆమె జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. వీరనారి చాకలి ఐలమ్మపేరిట



మహిళా విశ్వ విద్యాలయం, ఏప్రిల్ 2022లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులోని కోఠి మహిళా కళాశాలను తెలంగాణ తొలి మహిళా విశ్వవిద్యాలయంగా ప్రకటించింది. ఆ తర్వాత 2024లో అది వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంగా అవతరించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏఓ హకీమ్, బి.సి వెల్ఫేర్ అధికారిని జి. సునీత, జిల్లా గ్రామీణా భివృది శాఖ అధికారి రఘువరన్, యాదగిరి, శ్రీనివాస్ గౌడ్, శ్యామ్ ప్రసాద్, జిల్లా ఆడిట్ అధికారిణి,, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొని నివాళు లర్పించారు.

# కేంద్ర పథకాలను గడప గడపకు చేర్చాలి

**-మోడీ జన్మదినోత్సవాన రక్త ధాన శిభిరాలు**
**-17 నుంచి అక్టోబర్ 2 వరకు కేంద్ర పథకాలపై అవగాహన**
**-జిల్లా అధ్యక్షులు యాదగిరి బాబు**

జగిత్యాల, బ్యూరో ప్రభాత వార్త:



కేంద్ర ప్రభుత్వం, నరేంద్ర మోడీ చేపడుతున్న జనామోధిత పథకాలపై ప్రజలకు అవగాహనను పెంచుతూ గడప గడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను చేర్చాలని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు కోరారు. బుధవారం సేవా పక్వాడ జిల్లా స్థాయి కార్యశాల స్థానిక ఓ ఫంక్షన్ హాలులో జరుగగా జిల్లా అధ్యక్షులు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యాదగిరి బాబు మాట్లాడుతూ కేంద్రములోని మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన రెండో సారి ప్రజా సంక్షేమమే విధిగా పనిచేసున్నాడన్నారు. కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న పథకాలపై పూర్తి స్థాయిలో అవగాహనా కల్పించాల్సిన అవసరం ప్రతి కార్యకర్త పై ఉందన్నారు. ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు గడప గడప కు కేంద్ర పథకాలను తీసుకొనిపోవాలని అన్నారు.



నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి నియోజకవర్గలో రక్త ధాన శిభిరాలను నిర్వహిం చాలని పిలుపు నిచ్చారు. ఆత్మనిర్భర్ భారత్, బికిస్త భారత్ అంశాలపై మహిళా మోర్చా సారథ్యంలో చిత్ర లేఖన పోటీలతోపాటు స్వచ్ఛ భారత్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. 20 న బూత్ స్థాయిలో మొక్కలు నాటి దీన్ దయాళ్ జికి నివాళులు అర్పించాలన్నారు. అలాగే 21 న నమో మోరతాన్ నిర్వహించి విద్యార్థులను భాగస్వాములను చేయాలని కోరారు. 27 న దివ్యాంగులను సన్మానించి, ఉపకరణాలను పంపిణి చేయాలన్నారు. 28 న పద్మశ్రీ, పద్మ భూషణ్, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీతలను సన్మానించి, ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని యాదగిరి బాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శులు వడ్డే పల్లి శ్రీనివాస్, నలువాల తిరుపతి, పిల్లి శ్రీనివాస్, కన్నం అంజయ్య, ఎర్ర లక్షి ్మ, సదాశివ్, జిల్లా సేవ కన్వీనర్ సత్య నారాయణ, దశరథ రెడ్డి, దివాకర్ తోపాటు పలువురు ఉన్నారు.

# అర్హత గల సంఘాలకు రుణాలు అందించాలి

**సెర్ఫ్ విఓఏ ల సమావేశంలో యూబిఐ మేనేజర్ సంజీవ్ కుమార్**

కొడిమ్యాల, ప్రభాతవార్త:

కొడిమ్యాల మండల కేంద్రంలో సెర్ప్ ఆధ్వర్యంలో వీఓఏల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సంజీవ్ కుమార్ హాజరై మాట్లాడుతూ అర్హత కలిగిన సంఘాలకు రుణాలు సమయానికి మంజూరు చేసి, ఎన్‌పీఏలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే ప్రతి సంఘం సభ్యులు తప్పనిసరిగా కేవైసీ పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా నమో డ్రోన్ స్కీమ్ పై కూడా అవగాహన కల్పించారు. రైతులు సాంకేతిక పద్ధతులను వినియోగించుకొని మరింత ఉత్పాదకత సాధించాల్సిన అవసరాన్ని వివరించారు. ఇటీవల మండలానికి కొత్తగా వచ్చిన ఏపీఎం,




సీసీలను బ్యాంకు తరఫున సన్మానించారు. ఈ సందర్భంగా పాల్గొన్న అధికారులు, సిబ్బంది, సంఘాల ప్రతినిధులు మేనేజర్ సూచనలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం మల్లేశం, బ్యాంక్ సిబ్బంది ఆర్డీవో గజానన్, గోల్డ్ అప్రైజర్ స్వామి, సీసీలు శ్రీనివాస్, వీరకుమార్, స్వరూప, మరియా, కమల కుమారి, మండల సమాఖ్య అధ్యక్షులు పద్మ, సిబ్బంది అన్ని గ్రామాల విఓఏ లు పాల్గొన్నారు.

# నూతన సింగిల్ విండోను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఓదెల ,ప్రభాతవార్త:

ఓదెల మండలం కొలనూరు గ్రామంలో రైతుల కోరిక మేరకు పోత్కపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో కొలనూరు గ్రామంలో నూతన సింగిల్ విండో కార్యాలయాన్ని ప్రారంభించిన పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు ఎరువుల కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు ఈ సందర్భంగా రైతుబిడ్డ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎడవల్లి విజయపాల్ రెడ్డి అమెరికా పర్యటన ముగించుకొని స్వగ్రామానికి వచ్చిన సందర్భంగా వారిని శాలువతో ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే విజయ రమణ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, సింగిల్ విండో చైర్మన్ ఆళ్లసుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి, విజేందర్ రెడ్డి, బైరి రవిగౌడ్, సామ డిల్లిశంకర్, కుంచం మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు






# రజక యూత్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు



జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామ రజక యూత్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పు కనిక తెలంగాణ వీర వనిత మన చాకలి ఐలమ్మ అని భూస్వాముల అణచివేతకు ఎదురొడ్డి రైతుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆమె వీరోచిత గాధ ఎప్పటికీ మరువలేనిదని అందరు ఆమె పోరాటాన్ని స్మరిస్తూ ఆశయాన్ని బ్రతికిద్దామన్నారు ఈ కార్యకమంలో రజక యూత్ అధ్యక్షులు బొల్లారపు భూమేష్ ఉపాధ్యక్షులు బొల్లారపు గంగన్న యూత్ సభ్యులు రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన ఎమ్మెల్యే

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శ్రీ భక్త మార్కండేయ



దేవాలయం పద్మశాలి సేవా సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ గాయత్రి దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవ ఆహ్వాన పత్రికను ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ .ఈ కార్యక్రమంలో అధ్యక్షులు భోగ గంగాధర్, ఉపాధ్యక్షులు భోగ రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గాదసు రాజేందర్, సహాయ కార్యదర్శి మానపురి మహేష్, కోశాధికారి ప్రభాకర్, డైరెక్టర్ లు, మాజీ కౌన్సిలర్ కుసరి అనిల్, మాజీ సర్పంచ్ బాల ముకుందం, శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓల్డ్ హై స్కూల్ విద్యార్థులకు బ్యాగులు పంపిణీ

జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:

విద్యార్థి దత్తత కార్యక్రమంలో భాగంగా 2025 డాక్టర్ గొల్లపల్లి గణేష్ స్కూల్ అసిస్టెంట్ (తెలుగు) గారి సారధ్యంలో జగిత్యాల పట్టణంలో ఓల్డ్ హై స్కూల్ లోని 30 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ కార్యక్రమం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రకళ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష లు బోయిని పెల్లి ఆనంద్ రావు ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్ శ్రీనివాస్ విద్యా దేవి సురేందర్ మల్లికార్జున్ సంజీవరెడ్డి సావిత్రి రజిని సునీత రాజేష్ మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల జీవన ప్రమాణాలు పెంపుపై సర్కార్ ప్రత్యేక దృష్టి : మంత్రి అడ్లూరి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:





దివ్యాంగుల జీవన ప్రమాణాల పెంపుతోపాటు వారికి జీవనోపాధి కల్పించడంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు రాష్ట గిరిజన, మైనారిటీ,సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తిమ్మాపూర్ మండలం ఎల్. ఏం.డి కాలనీలో స్వాతంత్ర సమరయోధుల ట్రస్టీ ఆధ్వర్యంలో నడుపుతున్న మానసిక వికలాంగుల పాఠశాలలో ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి సిద్దిపేట శాఖ వారిచే బుధవారం నిర్వహించిన నేత్ర వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ విద్యాంగుల పాఠశాలల్లో మోలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నా మన్నారు.ముఖ్యంగా దివ్యాంగుల జీవన ప్రమా ణాలను పెంచడంతో పాటు వారికి జీవనోపాధి కల్పించడం కోసం 50 కోట్ల రూపాయలు వెచ్చిం చినట్టు చెప్పారు.ఉదాత్తమైన ఉద్దేశంతో మానసిక వికలాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న స్వాతంత్ర సమరయోధుల ట్రస్ట్ సభ్యులను మంత్రి అభినందించారు.సేవా భావంతో నిర్వహిస్తున్న ఇలాంటి పాఠశాలలకు ప్రభుత్వ ప్రోత్సాహం తప్పకుండా ఉంటుందన్నారు.తాను మంత్రి నయ్యాక కరీంనగర్ లోని మానసిక వికలాంగుల పాఠశాలకు చేయూతనందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరిన విషయాన్ని గుర్తు చేశారు.కేంద్ర ప్రభుత్వం ఇలాంటి పాఠశాలను పట్టించుకోకపోవడం చాలా బాధాకరమని ఆయన పేర్కొన్నారు.గత పదేళ్ల కేసీఆర్ పాలనలో ఏనాడూ ఈ పాఠశాలను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు.పాఠశాలలో పని చేస్తున్న సిబ్బంది జీతభత్యాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళతానన్నారు. రాష్ట్రమంత్రివర్గంలో తనకు చోటు దక్కడం వెనుక మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కృషి ఉందని మంత్రి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.

**దివ్యాంగులను ఆదరించాలి :**

ఎమ్మెల్యే కవ్వంపల్లి దివ్యాంగులను ప్రేమతో ఆదరించాల్సిన అవసరం ఉందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు.ప్రభుత్వ,స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలల్లో మోలిక వసతుల కల్పన, అభివృద్ధికి ప్రభుత్వంతోపాటు సేవా సంస్థలు,దాతలు ముందుకు రావల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.మానసిక వికలాంగులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఏడాది నిధులు ఇవ్వాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఈ సందర్భంగా మంత్రిని కోరారు.దివ్యాంగుల పాఠశాలను నిర్వహిస్తున్న సమరయోధుల ట్రస్ట్ ను ఆయన అభినందించారు.

**దివ్యాంగులకు ప్రత్యేక నిధులు :**

డైరెక్టర్ శైలజ దివ్యాంగుల అభివృద్ధికి ప్రభుత్వపరంగా ప్రత్యేక నిధులు ఇస్తున్నామని రాష్ట్ర మానసిక వికలాంగులశాఖ డైరెక్టర్ శైలజ చెప్పారు.రాష్ట్రవ్యాప్తంగా 60వేలకు పైగా దివ్యాంగులు ఉన్నారన్నారు.బాలభరోసా కార్యక్రమంతో ప్రత్యేకంగా సర్వే చేయించి, 5ఏళ్లలోపు దివ్యాంగులైన పిల్లలను గుర్తించి వారికి సరైన చికిత్స అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సమరయోధుల ట్రస్ట్ చైర్మెన్,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట్‌రెడ్డి,కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ తదితరులు పాల్గొన్నారు.

---

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట

ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి

మానకొండూర్,ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బుధవారం మానకొండూరు మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 100 మందికి రూ. 33 లక్షల 31 వెయి రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కవ్వంపల్లి లబ్ధిదారులకు పంపిణీ చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ..పేదలకు సీఎం సహాయ నిధి ఆపత్కాలంలో అండగా నిలిచి ఆదుకుంటుందన్నారు.ఆరోగ్యానికి గురైన ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తూ అండగా నిలుస్తుందన్నారు.ఆరోగ్యశ్రీ వర్తించని వారికి సీఎంఆర్ఎఫ్ కొండంత అండగా ఉంటుందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం లాంటిది అన్నారు. ప్రభుత్వపథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.



ఈ కార్యక్రమంలో మండల తాహసిల్దార్ విజయ్ కుమార్,మండల అభివృద్ధి అధికారి వరలక్ష్మి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, నాయకులు వాల అంజుత్ రావు, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి శ్రీనివాస్ రెడ్డి, బండి మల్లేశం, రామిడి తిరుపతి, తాళ్లపల్లి నరేశ్, మడుపు ప్రేమ్ కుమార్, కోంద్ర సురేష్, ఇర్ఫాన్, కనకం అశోక్, కొమురయ్య, దేవయ్య, మల్లికార్జున్, కనకం కుమార్, మాతంగి సహదేవ్, బాపు, పిట్టల వెంకటేష్, ఏగోళం శ్రీనివాస్ గౌడ్, వరహాల చారి, జీడి శ్యాంసుందర్, మండల నాయకులు పాల్గొన్నారు.

---

## అల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి ప్రతిష్టాత్మక అవార్డు

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

విద్యార్థులకు నాణ్యతమైన విద్యను అందించడం ద్వారా వారికి ఉజ్వల భవిష్యత్తు కల్పించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ టెక్నో పాఠశాలలో అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.గత 35 సంవత్సరాలుగా అల్ఫోర్స్ విద్యాసంస్థలు చాలా విశిష్టంగా ఉత్తమంగా విద్యారంగా అభివృద్ధికై సేవలను అందించడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దుతూ ప్రతిష్టాత్మకమైన ఐఐటి, ఐఐఎ,ఎన్ఐటి, ఎయిమ్స్ లలో, ప్రఖ్యాత మెడికల్ కళాశాలలో,సివిల్ సర్వీసెస్ లో సీట్లు సాధిస్తున్నారని వారు చెప్పారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అల్ఫోర్స్ విద్యాసంస్థల యొక్క పాత్ర చాలా అత్యుత్తమైనదని ప్రధానంగా విద్యారంగంలో క్రీడారంగంలో అగ్రగామిగా ఉండడమే కాకుండా విద్యార్థుల్లో చైతన్యాన్ని నింపుతూ పలు విజయాలకు వేదిక అవుతున్నదని హర్షం వ్యక్తం చేశారు . విద్యాసంస్థల ఆనందం నాటి నుండి తరగని ఉత్సాహంతో దృఢ సంకల్పంతో చక్కటి ప్రణాళికలు రూపొందించి విద్యార్థులకు చాలా సులభతరంగా బోధించడం జరుగుతుందని చెప్పారు. ఇప్పటివరకు అల్ఫోర్స్ విద్యాసంస్థలకు అనేక అంతర్జాతీయమ,జాతీయ స్థాయి పురస్కారాలు రావడం విద్యావిధానానికి ఒక్క గొప్ప ప్రశంశాన్ని గుర్తు చేశారు.ఢిల్లీకి చెందిన ప్రముఖ సంస్థ అయినా ఇండియన్ స్కూల్ అవార్డ్స్ మరియు వరల్డ్ ట్రేడ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ హైదరాబాద్ లో సంయుక్తంగా ప్రధానం చేయడం జరిగిందన్నారు. అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఈ అవార్డు బాధ్యతను పెంచినదని,రానున్న రోజుల్లో ఆల్ఫోర్స్ విద్యాసంస్థలు మరిన్ని అత్యుత్తమ ఫలితాలు సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి గొప్ప మార్గదర్శకమని హర్షం వ్యక్తం చేశారు.అవార్డు రావడంతో జిల్లాలోని పలు విద్యాసంస్థల యజమాన్యాలు,విద్యార్థి సంఘాల నాయకులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,మిత్రులు,శ్రేయోభిలాషులు,విద్యాసంస్థల సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి ఆయనను ఘనంగా సన్మానించారు.



---

## వృత్తి విద్య కోర్సుల పరీక్షలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

2024-25లో సింగరేణి ఆర్జీ 2 ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో యైటింక్లయిన్‌కాలనీ, పోతన కాలనీలలో నిర్వహించిన టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్, కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు ఖాదీ గ్రామోద్యోగ మహావిద్యాలయ్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఈ నెల 12న పరీక్షలను నిర్వహించనున్నట్లు డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి పి.అరవింద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి సెక్టార్ 3 హైస్కూల్‌లో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శిక్షణ పొందిన మహిళలు తప్పకుండా ఈ పరీక్షలకు హాజరు కావాలని ఆయన సూచించారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే శిక్షణ ధ్రువీకరణ పత్రాలు అందజేయనున్నట్లు వారు తెలిపారు. సకాలంలో పరీక్షలకు హాజరు కావాలని సూచించారు.

---

# కరీంనగర్ వార్త

## చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకం

సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ పోరాట పటిమ నేటికీ స్ఫూర్తిదాయకమని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం కలెక్టరేట్ రోడ్డు చౌరస్తాలో గల ఐలమ్మ విగ్రహానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా శాఖల అధికారులు,వివిద కుల సంఘాల ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పెత్తందారి వ్యవస్థకు వ్యతిరేకంగా చాకలి ఐలమ్మ స్ఫూర్తిదాయకమైన పోరాటం చేశారని గుర్తు చేశారు. తన హక్కుల కోసం ఎలుగెత్తి చాటిన సాహస వీరనారి ఐలమ్మ అని కొనియాడారు.చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని,ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపునిచ్చారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ అనగారిన వర్గాల హక్కుల సాధన కోసం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని అన్నారు.మహిళా శక్తికి చాకలి ఐలమ్మ ఒక నిదర్శమని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అనిల్ ప్రకాష్, రజక సంక్షేమ సంఘాల నాయకులు కొత్తకొండ రాజయ్య, రాచకొండ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ లో న్యూట్రీషన్ వారోత్సవాల వేడుకలు

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ పోషకాహార వారోత్సవ వేడుకలను"ఆల్ఫోర్స్ న్యూట్రిషన్ నోవా 2025" పేరిట ఘనంగా బుధవారం నిర్వహించారు.ఈ వేడుకలను కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి అధ్యక్షత నిర్వహించగా రెనీ గ్రూప్స్ ఆఫ్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ డైటీషియన్ స్ఫూర్తి ముఖ్య అతిథిగా వచ్చి,జ్యోతి ప్రజ్వలన చేసి కార్యకమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్ఫూర్తి మాట్లాడుతూ తినే ఆహారం పైనే ఆరోగ్యం ఆధారపడి ఉంటుందన్నారు.తీసుకునే ఆహారంలో కార్బోహైడ్రేట్స్,ప్రోటీన్స్,ఫైబర్,సూక్ష్మ పోషకాలు అన్నీ ఉండేలా చూసుకోవాలన్నారు.వివిధ రకాల ఇన్ఫెక్షన్లు,రోగాలను తరిమికొట్టేందుకు, రోగనిరోధక వ్యవస్థ,ప్రోటీన్లు,లిపిడ్లు, కార్బోహైడ్రేట్లు,ఖనిజాలు,ఫైబర్స్, విటమిన్లపై ఆధారపడి ఉంటుందని తెలిపారు.శరీరానికి విటమిన్స్ పుష్కలంగా అందితేనే,రోగ నిరోధక వ్యవస్థ బలంగా ఉంటుందన్నారు. అనంతరం రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 7 వరకు జాతీయ పోషకాహార వారోత్సవాలను, ఆహారపు అలవాట్ల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వారోత్సవాలను నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యకరమైన అలవాట్లు, జీవనశైలిని అవలంబిం చేందుకు పాటించాల్సిన విషయాలను నేర్పించేందుకు విద్యార్థినుల ద్వారా వివిధ ప్రదర్శనా కార్యక్రమాలను,అవగాహన శిక్షణ తరగతులను నిర్వహిం చామని తెలిపారు. ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాల్, న్యూట్రిషన్ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఉపాధ్యాయులకు సన్మానం

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో (బాలికల) ఇంచార్జీ ప్రధానోపాధ్యాయుడిగా పని చేసిన ఎస్పి రంగనాథ్



ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది మరొక పాఠశాలకు బదిలీ అయ్యారు. అదే విధంగా వి. బుచ్చిరెడ్డి పదోన్నతి పొందారు. పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు వీరికి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పి రంగనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యాబోధనలు అందించే ఉపాధ్యాయుల పట్ల సత్ప్రవర్తనతో ఉండి విద్యను అభ్యసించాలని కోరారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ మాట్లాడుతూ వారి కృషి పట్టుదలతో విద్య బోధనలో అందించి, శాశ్వత ముద్ర వేయించుకున్నారని ఆమె తెలిపారు. ఆర్‌యుపిపి రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్లా పదోన్నతి పొందిన ఉపాధ్యాయుల పట్ల తనకున్న ప్రేమ, ఆప్యాయతను పంచుకున్నారు. ప్రధానోపాధ్యాయులుగా వారి ఉజ్వల భవిష్యత్తు ఉండాలని, వారి సేవలు విద్యార్థులతో పాటు దేశానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరుకున్నారు.

## కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తా

### -- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

కమలాపూర్, ప్రభాత వార్త:
కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్ హైదరాబాద్ లోని మంత్రుల క్వార్టర్స్ లో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును కలిశారు. ఈ



సమావేశంలో చైర్మన్ నూతనంగా ఏర్పడిన కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధికి సహకారం అందించాలని మంత్రిని అభ్యర్థించారు. మంత్రి సానుకూలంగా స్పందించి, మార్కెట్ యార్డు అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డును అభివృద్ధి దిశగా తీసుకురావడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్న కూటమి ప్రభుత్వం మార్కెట్ యార్డు కమిటీల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధితో స్థానిక రైతులకు, వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుందని చైర్మన్ తెలిపారు. మంత్రి సహకారంతో మార్కెట్ యార్డు మౌలిక సదుపాయాలు మెరుగుపరచడం ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించవచ్చని వారు అభిప్రాయపడ్డారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ప్రతి మహిళ ఉద్యమించాలి

### -- బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
దొరల పాలనకు చమర గీతం పాడి భూమి కోసం, భుక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని జమ్మికుంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్ అన్నారు. వీర వనిత చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఇందిరానగర్ వద్ద గల చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ వీరత్వాన్ని ప్రతి మహిళ స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప మహిళ అని మహిళలోకానికి చాకలి ఐలమ్మ ఒక స్ఫూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పింగళి రమేష్, హుజూరాబాద్ నియోజకవర్గం ఇంచార్జీ ఆలేటి శ్రీరామ్, బిఆర్ఎస్ నియోజకవర్గం యూత్ నాయకులు జెకె, కార్మిక నాయకుడు సామ్రాజ్యం,



ద్రావిడ కళామండలి నాయకులు రామంచ భరత్ తదితరులు పాల్గొన్నారు.

-- ఇందిరా నగర్‌లో...

ధీర వనిత చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగించాలని జాతీయ బిసి సంక్షేమ సంఘం హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఇంగిలే రామారావు అన్నారు. జమ్మికుంట పట్టణంలోని ఇందిరా నగర్ వద్ద ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి 40 వ వర్ధంతి సందర్భంగా హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ ఇంగిలే రామారావు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం నాయకులు రాకేష్, సలీం, అశోక్, వెంకటేష్ కుమార్ పాల్గొన్నారు.



-- హుజురాబాద్ లో....

హుజురాబాద్ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద 40వ వర్ధంతి వేడుకలను మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో రజక సంఘం నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆమె భర్త, కుమారులు కమ్యూనిస్టు ఉద్యమంలో పాల్గొని పోరాడుతుంటే, ఐలమ్మ ఊరిలో జరుగుతున్న అన్యాయాలను సంఘానికి తెలియజేసి, ప్రజలను రజాకార్ల దాడుల నుంచి రక్షించేదని అన్నారు. రజాకార్ల దాడి సమయంలో చేదబావిలో దూకి ప్రాణాలను రక్షించుకున్న ఘటన ఆమె ధైర్యసాహసానికి నిదర్శనమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నిమ్మటూరి సాయికృష్ణ, రజక సంఘం అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, రజక సంఘం నాయకుడు కొలిపాక శంకర్, హుజూరాబాద్ మండల అధ్యక్షుడు సుంకరి రాజమౌళి, మాజీ కౌన్సిలర్లు నల్ల సుమన్, ముక్క రమేష్, మున్సిపల్ మేనేజర్ భూపాల్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకుడు వేల్పుల ప్రభాకర్, కొండ్రు నరేష్, నల్ల సదానందం, తెలంగాణ రామ్ రెడ్డి, ప్రతాప రాజు తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

## అక్షర జ్ఞానాన్ని అందజేస్తూ.. ప్రజా చైతన్యమే లక్ష్యంగా స్వేరోస్ ముందడుగు..

### జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్..

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రం నలుమూలాలో అక్షర జ్ఞానానికి చైతన్యానికి దూరంగా ఉన్న అణగారిన సమాజ అభివృద్దే ధ్యేయంగా స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్‌కుమార్ స్థాపించిన స్వేరోస్ సంస్థ ఈరోజు రాష్ట్ర నలుమూలాల అన్ని వర్గాల ప్రజలకు అక్షరాన్ని ఆయుధంగా మలుస్తూ



వారిని చైతన్యవంతులను చేయడమే లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతుందని జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ అన్నారు. బుధవారం హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో స్వేరోస్ ఆధ్వర్యంలో చేపట్టబోయే ప్రజా అభివృద్ధి కార్యాక్రమాలకు చేయుతనివ్వాలని కోరుతూ, మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్య ఘనంగా సన్మానించి, ఆయనకు విజ్ఞప్తి చేసారు. అణగారిన వర్గాల ప్రజలకు అండగా జ్ఞానవంతమైన సమాజాన్ని నిర్మించడానికి స్వేరోస్ అన్ని విధాలుగా ముందుండాలని రాష్ట్ర వ్యవస్థాపక స్వేరోస్ ఫౌండర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఈరోజు జమ్మికుంట మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కరీంనగర్ జిల్లా పరిధిలో స్వేరోస్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యలో మనుగడ సాధించడానికి వారికి అండగా నిలుస్తూ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షులు రాజేష్, ఉపాధ్యక్షులు ప్రదీప్‌ల ఆధ్వర్యంలో నూతన కమిటీని వేయడం జరిగిందన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్వేరోస్ నాయకులు గడప రాజు, ఎర్ర రాజులు హాజరుకాగా, నూతన కమిటీ అధ్యక్షులుగా శివరాత్రి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా శ్రీకర్, ఉపాధ్యక్షులుగా అజయ్, అభినయ్, అధికార ప్రతినిధిగా కార్తిక్, సంయుక్త కార్యదర్శులుగా వినయ్, యశ్వంత్‌లను నియమించడం జరిగిందని జిల్లా అధికార ప్రతినిధి ఆకినపల్లి ప్రవీణ్ వెల్లడించారు.

## మంత్రి శ్రీధర్ బాబుకు సన్మానం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:
విదేశీ విద్య కోసం విదేశీ విద్య చదువులకై వెళ్లిన పేద బ్రాహ్మణ విద్యార్థులకు ప్రయోజనం కోసం బ్రాహ్మణ పరిషత్తుకు నిధులు విడుదల చేసినందుకు మంత్రి శ్రీధర్ బాబును హైదరాబాద్ లో బుధవారం బ్రాహ్మణ సంఘ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పేద బ్రాహ్మణులు విదేశీ విద్య కోసం దరఖాస్తు చేసుకున్న వారికి బ్రాహ్మణ పరిషత్ ద్వారా అందించే డబ్బుల కోసం మంత్రి శ్రీధర్ బాబు 25 కోట్లు మంజూరు చేయడం సంతోషదాయకం అన్నారు. 2023 నుండి వారికి నిధులు రాక పేద బ్రాహ్మణులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, వారి చదువు కోసం ఖర్చు చేసిన డబ్బులకు వడ్డీలు కట్టలేక తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా నిధులు మంజూరు చేయించారని అన్నారు. నిధుల విడుదలలో సహాయపడిన అధికారులందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు వింజమూరి సుధాకర్, సీతారామయ్య, విష్ణుదాసు గోపాల్ రావు పాల్గొన్నారు.



## యూరియా కోసం రైతులు అధైర్య పడవద్దు

### -- ఏడిఏ గుండా సునీత

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:
యూరియా బస్తాల కోసం రైతులు అధైర్యపడవద్దని ఏడిఏ గుండా సునీత అన్నారు. యూరియా బస్తాలను దశల వారీగా మండలంలోని పిఏసిఎస్ లకు అందించడం జరుగుతుందని తెలిపారు. జమ్మికుంట మండలంలోని మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు గుండా సునీత సందర్శించి యూరియా అమ్మకాల సరళిని సమీక్షించారు. యూరియా బస్తాలను దశల వారీగా మండలంలోని పిఏసిఎస్ లకు అందించడం జరుగుతుందని రైతులు అధైర్యపడవద్దు అని కోరారు. మన గ్రోమోర్ ఎరువుల దుకాణంలో వేచి ఉన్న రైతులకు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరించారు. నానో యూరియా వైపు మొగ్గు చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజేష్, అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.



# ఓదెల మల్లన్న దేవాలయ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్: కలెక్టర్ శ్రీ హర్ష

- ఆలయ టికెట్లు ఇక ఆన్లైన్లో
- ఆలయానికి 500 మీటర్ల పరిధిలో రియల్ ఎస్టేట్ నిషేధం
- జిల్లా కలెక్టర్ శ్రీ హర్ష తో కలిసి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్రంలో పెద్ద దేవాలయాల్లో ఒకటైన పెద్దపెల్లి జిల్లాలోని ఓదెల శ్రీమల్లికార్జున స్వామి దేవాలయం ఒక్కటి బుధవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆలయానికి రాగా ఆలయ అధికారులు, ప్రధాన అర్చక బృందం కలెక్టర్,ఎమ్మెల్యే లను పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే ఆలయంలో ప్రత్యేకపూజలు చేశారు.వారికి స్వామివారి చిత్ర పటాని బహుకరించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఆలయ అభివృద్ధి కోసం తీసుకునే చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్ తో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆలయ అభివృద్ధికి మస్టర్ ప్లాన్ తయారు చేయాలని సూచించారు అంతకుముందు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మండల కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మికంగా తనిఖీ చేసి అంతరం రోజుకు ఎంతమంది ఓపి పేషంట్ల వివరాలు,రికార్డులో నమోదు చేసే వివరాలను పిహెచ్ డాక్టర్ సహబజ్ ఖాన్‌ను అడిగి తెలుసుకున్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నెలరోజుల్లోగా ఆలయ అభివృద్ధికి అందరి తో కలిసి మాస్టర్ ప్లాన్ రూపొందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి నిధులను మంజూరు చేయించేందుకు కృషి చేస్తామన్నారు.అలాగే ఆలయం పరిసరాలలో 500 మీటర్ల లోపు భూములలో నిర్మాణాలు గానీ,రియల్ ఎస్టేట్ వ్యాపారాలు గాని చేయరాద న్నారు.ఆలయ భవిష్యత్తు అవసరాల కోసం అందరు సహకరించాలని కోరారు.జిల్లాలోనే అతిపెద్ద దేవాలయాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే డబుల్ రోడ్డు నిర్మిస్తున్నామని,ఆలయ ప్రెన్సెస్ లో రోడ్డుపై సెంట్రల్ లైటింగ్ డివైడర్ లను నిర్మిస్తామన్నారు.ఓదెల ఆలయానికి సంబంధించి అన్ని రకాల టికెట్లను ఇక ఆన్లైన్లో విక్రయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఒగ్గు పూజారుల కోసం ఆలయ టికెట్లపై ఆదాయాన్ని 25 శాతం నుండి 35 శాతానికి పెంచి అందించనున్నట్లు చెప్పారు. ఆలయ అభివృద్ధికి పూర్తి పారదర్శకతతో పని చేయాలని ఆయన పాలకమండలికి సూచించారు.ఆలయ అభివృద్ధికి పూర్తి వ్యవస్థీకృత చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాను ఎప్పటికప్పుడు ఆలయాన్ని పర్యవేక్షణ చేయనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియ, తహసిల్దార్ ధీరజ్ కుమార్,ఎంపీడీవో తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ చీకట్ల మొండయ్య,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, ఆలయ ఈవో బి సదయ్య,ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ గోపు నారాయణరెడ్డి, ఆలయ కమిటీ డైరెక్టర్లు,మాజీ ప్రజాప్రతినిధులు, అధికారు లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా ప్రారంభమైన 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు

పారదర్శకంగా పోటీల నిర్వహణ

డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఎం.సావర్కర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:




సింగరేణి ఆర్జీ 2 మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న 54వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి.డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ కె.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా, చీఫ్ జడ్జిగా హైదరాబాద్ సౌత్ సెంట్రల్ జోన్ రీజియన్ 1 డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ ఉమేష్ ఎం.సావర్కర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన ముందుగా మైన్స్ రెస్క్యూ జెండాను ఆవిష్కరించి, రెస్క్యూ సభ్యులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం పోటీలకు సంబంధించిన డ్రా తీసి, పోటీలు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీలను పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన సభ్యులను ఎంపిక చేసి నాగ్‌పూర్‌లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని, ఎలాంటి ఒత్తిడికిలోనూ కాకుండా టీమ్ సభ్యులు తమ యొక్క ప్రతిభను కనబరచాలని, ఈ పోటీలలో మొట్టమొదటి సరిగా మహిళా టీములు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ పోటీలకు వివిధ విభాగాల డిడిఎంఎస్‌లు కిషోర్ కుమార్, దిలీప్ కుమార్, షేక్ నాగుల్ మీరా, సనత్ కుమార్, కమలేష్ కుమార్ వర్మ, కోమల్ చౌదరి, అనికేత్‌సింగ్, సుధీర్ కుమార్ బొల్ల న్యాయ నిర్ణేతలుగా వ్యవహరిస్తున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్ఆర్ 2 డిఎంఎస్ ఎన్.నాగేశ్వర్ రావు, ఓహెచ్ ఎడిఎంఎస్ డాక్టర్ జార్జ్ జాన్, కార్పొరేట్ సేఫ్టీ జిఎం చింతల శ్రీనివాస్, ఆర్జీ 3 జిఎం సుధాకర్ రావు, కార్పొరేట్ జిఎం రెస్క్యూ కె.శ్రీనివాస్ రెడ్డి, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్, జిఎం సేఫ్టీ రామగుండం రీజియన్ మధుసూదన్, ఆర్జీ 2 అఫిషియేటింగ్ జిఎం ఎం.రాముడు తదితరులున్నారు.

## గాయత్రిలో చాకలి ఐలమ్మ వర్ధంతి

పెద్దపల్లి, ప్రభాతవార్త:





పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో చాకలి ఐలమ్మ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పాఠశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక, మన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. చాకలి ఐలమ్మని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి మహిళ అన్ని రంగాల్లో ముందంజగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ.సమద్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శారద, ఉపాధ్యాయులు, విద్యార్థులున్నారు.

## ఓదెల బిజెపి మండల సమావేశంలో రసాబస

ప్రోటోకాల్ ఉల్లంఘనపై మండలాధ్యక్షుల ఆగ్రహం

ఓదెల, ప్రభాతవార్త:



పొత్కపల్లి గ్రామంలో పార్టీ ప్రబారి ఆధ్వర్యంలో మండల సమావేశం నిర్వహించగా, సమాచారం ఇవ్వలేదని మండల అధ్యక్షుడు కారెంగుల శ్రీనివాస్ అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి దురుసుగా ప్రవర్తించారని, కార్యకర్తలను వర్గాలుగా విభజిస్తూ పార్టీని దెబ్బతీస్తున్నారని మండల నాయకులు ఆరోపించారు. రాష్ట్ర, కేంద్ర పార్టీ దృష్టికి తీసుకెళ్తామని వారు పత్రికాసమావేశంలో స్పష్టం చేశారు.

# పెద్దపల్లి వార్త

## శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు

పాల్గొన్న 2100 మంది విద్యార్థులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



యైటింక్లయిన్‌కాలనీ శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. రామగిరి, పాలకుర్తి, కమాన్‌పూర్, ముత్తారం మండలాల పరిధిలోని ఇంజనీరింగ్ డిగ్రీ, ఇంటర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమికోన్నత పాఠశాల, అన్ని ప్రైవేటు స్కూల్లోని 8, 9, 10వ తరగతి విద్యార్థులు 2100 మంది ఈ పోటీల్లో పాల్గొన్నారు. పాఠశాల స్థాయిలో కృతజ్ఞత పరిపూర్ణ జీవనమునకు మార్గం అనే అంశంపై, ఇంటర్, డిగ్రీ స్థాయి విద్యార్థులకు వర్తమానంలో మన నడవడి, మన భవిష్యత్తును నిర్ణయిస్తుంది అనే అంశం మీద వ్యాసరచన పోటీ నిర్వహించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన మొదటి ముగ్గురు విజేతలకు ప్రశంసా పత్రాలతోపాటు బహుమతులు, రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతి వచ్చిన వారికి స్వర్ణ పతకంతో సత్కరించనున్నట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ నూక రమేష్ వెల్లడిరచారు.

## వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వనిత ఐలమ్మ

గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్

సుల్తానాబాద్,ప్రభాతవార్త:



వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని గ్రంథాలయ సంస్థ జిల్లా అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు.చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఐలమ్మ విగ్రహం వద్ద, స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని ఆమె విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనితని తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత,సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని ఆమె పోరాటాన్ని గుర్తు చేసారు.ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్, రఫిక్, దేవేందర్ కుమార్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 11న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా

నిర్వహణ జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి

సుల్తానాబాద్,ప్రభాతవార్త:

ఈ నెల 11న జిల్లాస్థాయి టీ.ఎల్.ఎం మేళా ను మండలంలోని గర్రెపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి ఒక ప్రకటనలో కోరారు.మండల స్థాయిలో జరిగిన టీ.ఎల్.ఎం మేళాలో ప్రతిభ కనబరిచిన 10 మంది ఉపాధ్యాయులు ప్రతి మండలానికి 10మంది జిల్లా వ్యాప్తంగా ఎంపికైన 140మంది ఉపాధ్యాయులు జిల్లా స్థాయి టీ.ఎల్.ఎం మేళ లో పాల్గొనాలని, జిల్లా స్థాయిలో 8 టీ.ఎల్.ఎం లను ఎంపికచేసి రాష్ట్రస్థాయికి పంపడం జరుగుతుందని అన్నారు.మండల స్థాయిలో ఎంపికైన ప్రతి ఉపాధ్యాయులు ఒక టీ.ఎల్.ఎం ను మాత్రమే ప్రదర్శనకు తీసుకు రావాలని జిల్లా విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.

## గోవు విశ్వ మానవాళి మనుగడకు ఆధారం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



విశ్వహిందూ పరిషత్ గో రక్షక్ ప్రాంత ప్రముఖ్ గా దేవులపల్లి నవీన్ ను విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి విద్యాసాగర్ ప్రకటించారు. బుధవారం విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షుడు గుండా వరప్రసాద్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సమావేశానికి విశ్వహిందూ పరిషత్ ప్రాంత ప్రచార ప్రముఖ్ బాలస్వామి, విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి ఆదిమూలం విద్యాసాగర్, విశ్వహిందూ పరిషత్ గోరక్షక్ ప్రాంత టోలి ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ గోవు విశ్వ మానవాళి మనుగడకు ఆధారమని, గోవు సంరక్షణ కుటుంబానికి ఆరోగ్యం, ఐశ్వర్యం, సంపద ఎంతో ఉపయోగకరమని, గో హత్య మహా పాపమని, రాబోయే రోజుల్లో భారత ప్రభుత్వం గోవు కమిషన్ ఏర్పాటు చేయాలని, ప్రతి మండలానికి గోచర భూములను 25 ఎకరాలు తగ్గకుండా ఏర్పాటు చేయాలని, గోవులను సంరక్షించేటువంటి రైతులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతినెల 2000 రూపాయలు సంరక్షణ కింద అందజేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. భారతదేశం ప్రపంచ దేశాలకు విశ్వగురుగా మారిందని, ఆర్థిక రంగంలో ప్రపంచంలో మూడవ స్థానంలో చేరుతుందని, ప్రపంచానికి శాంతి మార్గాన్ని చూపిందని, ప్రపంచానికి హిందూ శక్తిని బాహాటంగా ప్రకటించిందని పేర్కొన్నారు. అనంతరం మండల గో రక్షక్ మండల ప్రముఖ్ గా దేవులపల్లి నవీన్ ను ప్రకటించారు. ఈ కమిటీలో నూతన కార్యవర్గ సభ్యులు జమ్మికుంట సహ ప్రముఖ్ బోళ్ల బత్తిని సాయి, ప్రకాష్, సంపర్క ప్రముఖ్ పల్లి శ్రీనివాస్, విజ్ఞాన పరిరక్ష ప్రముఖ్ పాలిక్ నిరూప్ లని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి విద్యా సాగర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల కార్యదర్శి కూన మల్లేశం, సంఘ పెద్దలు ఎక్కటి రఘుత్వం రెడ్డి, సంధిల సారంగపాణి, కురిమిళ్ళ అశోక్, డింగరి రవి కుమార్, ఇంగిలే ప్రభాకర్, విశ్వహిందూ పరిషత్ కార్యకర్తలు బచ్చు శివన్న, రమేష్, ఏబీవీపి కార్యకర్తలు అజయ్, వివిధ క్షేత్రాల స్థాయిల నుంచి పలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముజాహిద్ హుస్సేన్ కు ముస్లిం నాయకుల సన్మానం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ జామా మజీద్, ఈద్గా మేనేజ్ మెంట్ కమిటి అధ్యక్షుడు ముజాహిద్ హుస్సేన్ మక్కాను దర్శించుకునేందుకు వెళ్తున్న సందర్భంగా ఆయనను హుజూరాబాద్ లో బుధవారం ముస్లిం సంఘ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్కా కు వెళ్లడం ముస్లింలకు పవిత్రమైన కార్యమని అన్నారు. దేవుని కటాక్షం ఉండడం ముజాహిద్ అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సంఘ నాయకులు మహమ్మద్ అంజదుల్లా ఖాన్, ఎండి. హర్షద్, షఫీ, సల్మాన్, మున్వార్, సుబేర్, షారుఖ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం తప్పని ఇబ్బందులు

### -- బారులు తీరిన రైతులు...

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల ప్రాథమిక సహకార పరపతి సంఘానికి మంగళవారం నాలుగు వందల బస్తాలు రాగా, యూరియా పంపిణీ కి సహకార సంఘం ముఖ్య నిర్వహణాధికారి సిహెచ్ ప్రకాష్ రెడ్డి, వ్యవసాయ అధికారి గణేష్ నేతృత్వంలో బుధవారం వీణవంక మండల కేంద్రంతో పాటు పోతిరెడ్డి పల్లి, నర్సింగాపూర్, రామకృష్ణాపూర్, లస్మక్కపల్లి, వల్బాపూర్, బ్రాహ్మణ పల్లి గ్రామాలకు ఆయా గ్రామాలకు దామాషా ప్రకారం యూరియాను కేటాయించగా సమాచారం అందుకొన్న రైతులు ఉదయం ఆరు గంటలకు సొసైటి కార్యాలయం ముందు బస్తాల కోసం మధ్యాహ్నం వరకు పడిగాపులు కాయగా వీణవంక కు చెందిన రైతులు తమకే మొదట అందించాలని అధికారులతో వాగ్వాదానికి దిగడం అప్పటికే ఎలాంటి గొడవలు జరగకుండా స్థానిక ఎస్ఐ ఆవుల తిరుపతి సొసైటి కార్యాలయం వద్దకు చేరుకొని అటు అధికారులకు, ఇటు రైతులతో ఆందోళన చేయవద్దని అందరికి యూరియా దొరుకుందని వారింపజేసి సజావుగా సాయంత్రం ఆరు గంటల వరకు బస్తాలు పంపిణీ జరిగింది.



## రైతులకు సరిపడే యూరియా అందించడంలో బిజెపి ప్రభుత్వం విఫలం

### -- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

ఖరీఫ్ సీజన్ రైతులు సాగు చేసిన పంటలకు సరిపడే యూరియా అందించడంలో కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గూడెపు సారంగపాణి అన్నారు. బుధవారం ఆయన ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ సేద్యానికి సరిపడే యూరియా సప్లై చేయడంలో బిజెపి ప్రభుత్వం, ప్రధాన మంత్రి మోదీ, కేంద్ర మంత్రి బండి సంజయ్ వైఫల్యం చెంది రైతులను ఇబ్బందుల పాలు చేయడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాటా తొమ్మిది లక్షల మెట్రిక్ టన్నుల పై చిలుకు అయితే మన రాష్ట్రానికి వచ్చిన వాటా ఐదు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సప్లై కావడం పట్ల ఇక నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రాకపోవడం, బండి సంజయ్ తెప్పించకపోవడం ఈ రాష్ట్రంలో రైతులకు ఇబ్బంది జరుగుతున్న మాట వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున వారి కేంద్రం నుండి యూరియా రాకపోవడం బిజెపి ప్రభుత్వానికి సిగ్గుచేటు అని తెలిపారు. ఇదే విధంగా కొనసాగితే కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతంగం పక్షాన బిజెపి నాయకుల ఇల్లు ముట్టడిస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.




## నర్సింగాపూర్ లో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో రజక సంఘం



ఆధ్వర్యంలో బుధవారం వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పి, మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని ఈ సందర్భంగా తెలిపారు. గ్రామంలో ఆమె విగ్రహం ఏర్పాటు కోసం ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం ఆధ్వర్యంలో రాచర్ల కుమార్, రవీందర్, రమేష్, అనిల్, సునీల్, సారయ్య, తిరుపతి, గణేష్, సదానందంతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంపత్ రెడ్డికి కాళోజీ పురస్కారం

వీణవంక, ప్రభాత వార్త:

తెలుగు భాషాభివృద్ధికి విశిష్ట సేవలందిస్తున్నందుకు వీణవంక ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ (తెలుగు)గా పని చేస్తున్న పెద్ది సంపత్ రెడ్డికి కాళోజీ పురస్కారం లభించింది. తెలంగాణ భాషా దినోత్సవంను పురస్కరించుకొని కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ ఈ టెక్నో పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సంపత్ రెడ్డిని ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి, వీణవంక హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పులి అశోక్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.



# చొప్పదండి వార్త



## మున్నూరు కాపు సంఘం సభ్యత్వ నమోదు

చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి మండలంలో తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు పటేల్ ఆధ్వర్యంలో మున్నూరు కాపు సంఘ సభ్యత్వ నమోదు చేపట్టారు ఈ కార్యక్రమంలో చొప్పదండి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మహేందర్ పటేల్ చొప్పదండి మండల్ ఇన్చార్జ్ మద్దపల్లి శ్రీనివాస్ పటేల్ రాష్ట్ర కార్యదర్శి రామడుగు మండల్ ప్రెసిడెంట్ పూదరి తిరుపతి రాష్ట్ర కార్యదర్శి దామర సంతోష్ పటేల్ మంకమ్మ తోట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ముప్పిడి సునీల్ కుమార్ చొప్పదండి మండల్ మున్నూరు కాపు కుల బాంధవులు ఆయా సంఘాల కార్యదర్శులు ప్రెసిడెంట్లు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కనకం అమర్ బాబు మాట్లాడుతూ మున్నూరు కాపు కుల సంఘాన్ని బలోపేతం చేయడానికి కులబాంధవులందరూ పెద్ద సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని భారీ సంఖ్యలో సభ్యత్వాలు చేయించి మున్నూరు కాపు కులమును బలోపేతం చేయడానికి కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు నాయకులు కొట్టే అశోక్ తోట కోటేష్ ఆకుల సురేష్ ఆవుల రమేష్ సత్తు తిరుపతి సత్తు శ్రీను పట్టణ అధ్యక్షుడు కొట్టే చంద్రయ్య గాండ్ల లక్ష్మణ్ వరల తిరుపతి మరిమడ్ల రాజు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డుల ప్రధానం

చొప్పదండి ప్రభాతవార్త,

చొప్పదండి మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను



ప్రధానం చేశారు ఈ మేరకు పట్టణంలోని హరి కిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి పి మోహన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవార్డులు మరింత బాధ్యతను పెంచుతాయని గుర్తు చేశారు ప్రభుత్వ పాఠశాలలో విద్యను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి ఇప్పనపల్లి సాంబయ్య డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ ఆర్నకొండ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస దీక్షి తులు వెదురు గట్ట ప్రధానోపాధ్యాయులు దామర అశోక్ రెడ్డి ఉపాధ్యాయులు సముద్రాల అంజయ్య బండపల్లి మల్లికార్జున్ మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- ప్రొసిడింగ్ పత్రాల అందజేత**

వేములవాడ, ప్రభాతవార్త.

రాష్ట్రంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని 14, 21, 28 వార్డుల్లో పలు కుల సంఘ భవనాల నిర్మాణానికి మంజూరైన ప్రొసిడింగ్ పత్రాలను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేములవాడ పట్టణ పరిధిలో 43 కుల సంఘాలకు 2.50కోట్ల నిధులను మంజూరు చేసి మంజూరు పత్రాలను అందజేశామని తెలిపారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం అభివృద్ధిని కేవలం రంగు రంగుల బ్రోచర్లలో, వీడియోలలో చూపెట్టారని, కానీ ప్రజా ప్రభుత్వం అభివృద్ధిని క్షేత్ర స్థాయిలో చేసి చూపెడుతుందన్నారు. ఇప్పటికే వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం అయ్యాయని



అన్నారు. కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నప్పుడు ఒకరిద్దరికి నష్టం వాటిల్లుతుందన్నారు. ఆనిర్ణయం వల్ల వేలాది మందికి లబ్ధి చేకూరుతుందని, వారి త్యాగం మరువలేనిదన్నారు. వారిని తప్పకుండా ప్రభుత్వం తరుపున ఆదుకుంటామన్నారు. రానున్న రోజుల్లో సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో వేములవాడ పట్టణంతోపాటు నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తామన్నారు.

## వేములవాడ వార్త

## అగ్రగామి మహిళా యోధురాలు చాకలి ఐలమ్మ

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

వేములవాడ, ప్రభాతవార్త.



తెలంగాణలో సామాజిక న్యాయం కోసం పోరాడిన అగ్రగామి మహిళా యోధురాలు చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలో కాంగ్రెస్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి ప్రభుత్వ విప్ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై, చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధైర్య సాహసాలకు మారుపేరు చాకలి ఐలమ్మ అని అన్నారు. ఆమె ధైర్య సాహసాలు నేటి తరానికి ప్రేరణనిస్తున్నాయని పేర్కొన్నారు. ఐలమ్మ చూపిన మార్గంలోనే సమాజం ముందుకు సాగాలంటూ తెలిపారు. ఈ తరం యువత వారి ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకుపోవాలని సూచించారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

ప్రభాతవార్త కొనరావుపేట:



మండల లోని కనగర్తి కొనరావుపేట తదితర గ్రామాల్లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి తెలంగాణ పోరాట యోధురాలు సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు జీనుకా కర్ణాకర్ పరుశురాములు వెంకటి చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్‌కు సన్మానం

చందుర్తి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



చందుర్తి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టిన గుడిసె విజయ్ ను బుధవారం మూడపల్లి గ్రామంలో స్వశక్తి మహిళలు, మరిగడ్డ గ్రామంలో యువకులు, చందుర్తి మండల కేంద్రంలో నాయకులు శాలువాలతో సన్మానించారు, అన్ని వర్గాల ప్రజలకు బ్యాంకు సేవలను అందిస్తామని మేనేజర్ విజయ్ తెలిపారు.

## పారిశుద్ధ కార్మికుని కుటుంబానికి మున్సిపల్ కమిషనర్ పరామర్శ

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో గత కొంతకాలంగా పారిశుద్ధ కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న ఆరేపల్లి చంద్రయ్య నాలుగు రోజుల క్రితం అనారోగ్యం మృతి చెందాడు. అతని కుటుంబాన్ని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ బుధవారం పరామర్శించి, వారికి మనోధ్యైర్యం కల్పించారు. మున్సిపల్ ఆఫీస్ సిబ్బంది, వార్డ్ ఆఫీసర్ల తరపున రూ.20వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఆఫీసర్ మనోహర్, వార్డ్ ఆఫీసర్లు శ్రీనివాస్, కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## యూరియా బస్తాల కోసం బారులు

**- ప్రతిరోజు రైతులకు కష్టాలే**

**- ఎన్గల్ లో గంటల తరబడి రైతుల నిరీక్షణ**

చందుర్తి–ప్రభాతవార్త:



యూరియా బస్తాల కోసం గంటల తరబడి బారులు తీరినా.. బస్తాలు దొరకడం లేదు, చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో బుధవారం ఐకెపి ఆధ్వర్యంలో గ్రామానికి 450యూరియా బస్తాలను సరఫరా చేయగా 240 మంది రైతులకు రెండు బస్తాల చొప్పున పంపిణీ చేశారు. ఉదయం 10:00 నుండి సాయంత్రం 5 గంటల వరకు క్యూలైన్లో బారులు తీరగా సుమారు 50 మంది రైతులకు బస్తాలు లభించకపోవడంతో నిరాశతో వెనుదిరిగారు. అధికారులు మిగతా రైతులకు టోకెన్లు అందజేసి రెండు మూడు రోజుల్లో మళ్ళీ బస్తాలు సరఫరా చేస్తామని సర్ది చెప్పారు. గత నాలుగు రోజుల క్రితం బండపల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో బస్తాల పంపిణీలో సామాన్య రైతులకు అన్యాయం జరిగిందని గ్రామస్తులు తెలిపారు, అధికార బలంతో కొంతమంది పెద్ద సంఖ్యలో యూరియా బస్తాలను తీసుకువెళుతున్నట్లు ప్రచారం జరుగుతుంది, ఇప్పటికైనా అధికారులు పారదర్శకంగా రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేయాలని కోరుతున్నారు.

## మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

చందుర్తి సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:



చందుర్తి మండల కేంద్రంలోని నిర్మాణం అవుతున్న శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఎన్నారై మోతే రాములు బుధవారం 5 లక్షల రూపాయల నగదును గ్రామ పెద్దల ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులకు బుధవారం రాములు తనయుడు అందజేశారు, ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలక పెంటయ్య నాయకులు గోట్టే ప్రభాకర్, కత్తి తిరుపతి, పులి నారాయణ, లింగాల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూచిక బోర్డు ధ్వంసం

**-గ్రామస్తులు ఆగ్రహం**





ప్రభాతవార్త కొనరావుపేట:

కోనరావుపేట మండలం వట్టిమల్ల, మరిమడ్ల, నిమ్మపెల్లి జంక్షన్ వద్ద ఉన్న సిరిసిల్ల, మరిమడ్ల, వేములవాడ ప్రధాన రహదారి శివారు ప్రాంతంలోని సూచిక బోర్డును కొందరు దుండగులు రాత్రి సమయంలో కూల్చివేశారు. ఉదయం ఈ విషయాన్ని గమనించిన గ్రామ ప్రజలు బోర్డును తిరిగి పునర్నిర్మించారు. గ్రామస్తులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ఈ విషయం పై గ్రామస్తులు కోనరావుపేట ఎస్సై ప్రశాంత్ రెడ్డి తెలుపగా దుండగులపై విచారణ జరిపి తగిన శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామని గ్రామస్థులకు హామీ ఇచ్చారు.

# మంత్రి శ్రీధర్‌బాబు చే నేడు పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు

**మంథని,ప్రభాతవార్త:**



రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నేడు మంథని పట్టణంలో గురువారం పలు అభివృద్ధి పనులకుప్రారంభోత్స వాలు చేయనున్నారు. ఉదయం 9:30 గంటలకు శ్రీపాద కాలనీ వద్ద రూ 80 లక్షలతో నిర్మించబోతున్న నూతన(ఎస్‌పిఎం) ట్రాన్స్ఫార్మర్స్ రిపేర్ సెంటర్ శంకుస్థాపన చేయనున్నారు. 10 గంటలకు మంథని మున్సిపాలిలోని గర్ల్స్ పాఠశాల లో టీచ్ ఫర్ చేంజ్ (మంచు లక్ష్మీ ఫౌండేషన్) ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను ప్రారంభోత్సవం చేయనున్నారు. 12:00 గంటలకు మంథని మంత్రి క్యాంప్ కార్యాలయంలో విద్యార్థులకు బుక్స్ బ్యాగ్స్ మంత్రి చేతుల మీదుగా పంపిణీ చేయనున్నారు. 12:30 గంటలకు మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంథని, రామగిరి, కమాన్ పూర్, 205 ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు మంజూరు పత్రాలను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయనున్నారు. అదే విధంగా 2 గంటలకు ముత్తారం మండలంలోనీ దర్యాపూర్ వద్ద రెండు కోట్ల 80 లక్షలతో నిర్మించబోతున్న దర్యాపూర్ సబ్‌స్టేషన్ రెండు కోట్ల 20 లక్షలు నిర్మించబోతున్న పోతారం సబ్‌స్టేషన్ ను శంకుస్థాపన చేయనున్నారు. 2:30 గంటలకు ముత్తారం తాసిల్దార్ కార్యాలయం వద్ద 18 కళ్యాణలక్ష్మి చెక్కులు, ముత్తారం ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రారంభోత్సవం తో పాటు రూ20లక్షలతో జిల్లాలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం రూ.12 లక్షలతో లక్కారం అంగన్వాడి భవనం శంకుస్థాపన మరియు డి ఎం ఎఫ్ టి నిధుల నుండి ముత్తారం మండలంలోని పలు పాఠశాల, అంగన్వాడి రిపేర్లు రెండు కోట్ల 81 లక్షలు పనులను, మంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన చేయనున్నారు. అనంతరం ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలోని మొట్టమొదటిసారిగా ఏఐ కంప్యూటర్ ల్యాబ్‌ను మంత్రి ప్రారంభంచేస్తారు. పాఠశాలలోని ఉపాధ్యాయులకు విద్యార్థులకు బుక్స్ పంపిణీ, అడవి శ్రీరాంపూర్ గ్రామం లో టీ ఫైబర్ సిఎస్ఆర్ ద్వారా గ్రామానికి సీసీటీవీ ప్రారంభోత్సవం చేయనున్నారు. ఇందిరమ్మ ఇంటి పత్రాల పంపిణీ మంత్రి పంపిణీ చేస్తారని మంత్రి శ్రీధర్‌బాబు వ్యక్తిగత సహాయకులు చంద్రశేఖర్ తెలిపారు.



# మంథని వార్త

## నీలం మధు సభకు తరలిన ముదిరాజ్ లు

**మానకొండూర్: ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా కేంద్రంలో బుధవారం జరిగిన తెలంగాణ ముదిరాజ్ పోరాట సమితి(టిఎంపిఎస్)సభ విజయవంతం అయింది. సభకు ముదిరాజ్ లు భారీగా తరలివెళ్లారు. సభకు ముఖ్య అతిథిగా టిఎంపిఎస్ రాష్ట్ర వ్యవస్థాపకులు, మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, ఎంపి కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్, టిఎంపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సుంకరబోయిన మహేష్ ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉప్పరవేని రంజిత్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు హాజరు కాగా, జిల్లా నలుమూల నుండి మత్స్యపారిశ్రామిక సహకార సంఘాల చైర్మన్ లు, వైస్ చైర్మన్ లు, డైరెక్టర్లు, ముదిరాజ్ లు వేలాది మంది హాజరయ్యారు. ముదిరాజ్ నాయకులు నీలం మధు ముదిరాజ్ ను పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. మానకొండూర్ నియోజకవర్గం నుండి టిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి కీసర సంపత్ ముదిరాజ్, నాయకులు ఎరవేని రామాంజనేయులు ముదిరాజ్, గట్టు శ్రీధర్ ముదిరాజ్, కీసరి సదానంద్ ముదిరాజ్, తాళ్ళ శేఖర్ ముదిరాజ్, పప్పు సమ్మయ్య ముదిరాజ్, కొలిపాక ప్రవీణ్ ముదిరాజ్, పొలవేని మునిందర్ ముదిరాజ్, పొలవేని రాజేష్ ముదిరాజ్, కీసరి శంకర్ ముదిరాజ్, కీసరి మల్లయ్య ముదిరాజ్ తో పాటు ముదిరాజ్ లు అధిక సంఖ్యలో సభకు హాజరయ్యారు.

## బీహార్ మహాసభలకు బయలుదేరిన జిల్లా రైతు కూలీ సంఘం నాయకులు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



ఆల్ ఇండియా ఖేత్ మజ్దూర్ కిషన్ సభ ఆధ్వర్యంలో బీహార్ రాష్ట్రంలోని సాసరం లో జాతీయ బహిరంగ సభకు కరీంనగర్ జిల్లా రైతుకూలీ సంఘం నాయకులు తరలివెళ్లారు. ఈసందర్భంగా ర్యాలీ కళాకారులను డప్పు కళాకారులు కోలాటం వివిధ కళారూపాలు మధ్య వేలాది మంది ఎర్రజెండ మధ్య నగరములో ఊరేగింపు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర ప్రతినిధులు రాష్ట్ర కోశాధికారి భామండ్ల రవీందర్ ,రాష్ట్ర నాయకులు కత్తుల మారుతి, సోమిశెట్టి దశరథం, మోడం మల్లేష్, ఈర్ల పైడి, శ్రీలత, సంగీత ,ఆనంద్ ,కుమార్ ,అశోక్ గౌరయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాంపల్లి కిష్టయ్య సంస్మరణ సభ

**మంథని,ప్రభాతవార్త:**



శత వసంతాల స్వాతంత్ర్య సమర యోధులు రాంపల్లి కిష్టయ్య సంస్మరణ సభ ఈనెల 11న నిర్వహించనున్నామని మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంథని ముద్దు బిడ్డ శత వసంతాల స్వాతంత్ర్య సమర యోధులు రాంపెల్లి కిష్టయ్య సంస్మరణ సభను విజయ వంతం చేయాలని ఆయన కోరారు, రాంపెల్లి కిష్టయ్య అతని బాల్య దశనుండి ప్రజా క్షేత్రంలో విశిష్ట సేవలందించిన గత 31 వ తేదీన అమరులయ్యారని పేర్కొన్నారు. నాలుగు దశబ్దాల పాటు విద్యా రంగంలో సమున్నత సేవలందించి నేటికింకి నాదార్ సాబ్ గా చెలమణీ అయ్యారని కొనియాడారు. ఉద్యోగ రీత్యా విధి నిర్వహణలో ఉన్నప్పుడు తనను సంప్రదించిన వారికీ సముచిత సలహాలు ఇచ్చి వేలాది మందికి ఆదరణీయులైనారన్నారు. మంథని విద్యార్థి యువత ఆధ్వర్యంలో గురువారం ఉదయం మంథని ఫ్రెండ్స్ క్లబ్ లో జరుగనున్న సంతాప కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కొండేల మారుతీ కోరారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేసిన మండల విద్యాధికారిణి సరస్వతి

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరుకుల్ల అరుణకుమారిరమేష్ దంపతులు విరాళంగా ఇచ్చిన పది వేల రూపాయల విలువైన క్రీడాదుస్తులు మండల విద్యాధికారిణి సరస్వతి చేతులమీదుగా అందించారు. ఈ సందర్బంగా సరస్వతి మాట్లాడుతూ విద్యార్థులకు క్రీడా దుస్తులను విరాళంగా అందించటం అభినందనీయమనీ, దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అవసరమైనవి అందించటం సంతోషకరమైన విషయమని ఇంకా దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు చేయవలసిందిగా పిలుపునిచ్చారు. విద్యార్థులు ఏకగ్రాతతో చదివి ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆమె ఆశించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీరుకుల్ల అరుణకుమారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎస్. లక్ష్మణ్, అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లిడర్ చామనపల్లి రమేష్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ ఎస్ తిరుమల, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైంది

**గోదావరిఖని ఏసీపీ మడత రమేష్**

**మంథని,ప్రభాతవార్త:**



సమాజంలో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమైందని గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ అన్నారు. మంథనిలోని ప్రెస్‌క్లబ్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఏసీపీ మడత రమేష్ మాట్లాడుతూ జర్నలిజం అంటే సమాజానికి సామాజిక స్వరమన్నారు. ఎండ వాన చలి అనే తేడా లేకుండా ఎన్నో కష్టాలను ఎదుర్కొని పరిశోధనాత్మకంగా ప్రజల కష్టాలను వెలికి తీసే గొప్ప వృత్తి అని అన్నారు. ఇటు ప్రభుత్వానికి అటు ప్రజలకు వారధిగా పని చేస్తూ నిజం కోసం నిరంతరం అన్వేషించే జర్నలిస్టుల పాత్ర సమాజంలో ఎంతో కీలకమైందన్నారు. ఆనంతరం ఏసీపీ మడత రమేష్‌ను ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు అంకరి కుమార్, ప్రధానకార్యదర్శి పోతరాజు సమ్మయ్య, కోశాధికారి తగరం రాజు, సహాయకార్యదర్శి గంధం ఆంజనేయులు, సీనియర్ జర్నలిస్టు కొమురోజు చంద్రమోహన్, పెండ్యాల రామ్‌కుమార్, లక్కాకుల నాగరాజు, బాసాని సాగర్‌లు శాలువాతో సన్మానించి పూలబోకెను అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ బి.రాజు, ఏఎస్ఐ మల్లయ్య, కానిస్టేబుళ్లు, ఇతర సిబ్బంది ఉన్నారు.

## సీఎం ఐటీ మంత్రి చిత్రపటాలకు క్షీరభిషేకం

**మంథని రూరల్ ,ప్రభాతవార్త:**



మంథని మండలం బిట్టుపల్లి గ్రామంలో డిఎంఎఫ్టి నిధుల ద్వారా బిట్టుపల్లి పాఠశాల క్లాస్ రూమ్ కు 10లక్షలు అడిషనల్ క్లాస్ రూమ్ కు 10లక్షలు కాంపౌండ్ వాల్ కు 5 లక్షలు మంజూరు చేసిన ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సీఎం రేవంత్ రెడ్డికి బుధవారం బిట్టుపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు క్షీరభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత పదిసంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పాఠశాల పక్క భవనం తీసుకురాలేదు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు సంవత్సరాలలో ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు తెలుపగా వెంటనే పాఠశాలకు నిధులు మంజూరు చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు పోగుల మహేందర్, గ్రామశాఖ ఉపాధ్యక్షుడు గువ్వల రాజమల్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోగుల సాగర్, కాసు రాజేందర్, చిలివేరి మల్లయ్య, యూత్‌అధ్యక్షుడు వేల్పుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు చెరుకుతోట భగత్, తెలుసూరి కుమార్, పోగుల బుచ్చయ్య, తోట మల్లయ్య, తోట్ల రవీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మైనారిటీ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

**మంథని రూరల్ ప్రభాతవార్త:**

మంథని మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో ఖాళీ సీట్ల భర్తీ కోసం దం ఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బీ.శ్యామల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతిలో ఎస్ టీ ఒక్క సీటు, ఓసి ఒక్క సీటు, 6వ తరగతిలో బీసీ ఒక సీటు ఖాళీగా ఉన్నట్లుగా పాఠశాల ప్రిన్సిపల్ బి శ్యామల తెలియజేశారు అర్హత, ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపుకై కృషి చేయాలి

## -బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి



పెగడపల్లి, ప్రభాతవార్త:

స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపుకై ప్రతి కార్యకర్త కృషి చేయాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు లోకమల్లారెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని నంచర్ల గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోక మల్లారెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడూ బి.ఆర్.ఎస్ పార్టీ కి అండదండగా ఉంటున్న నంచర్ల గ్రామం రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాబోయే రోజుల్లో బి.ఆర్.ఎస్ పార్టీని బలోపేత చేయడానికి ప్రతి ఒక్కరు ఒక సైనికుడిగా పనిచేస్తూ ఎవరి గ్రామంలో వారు మాజీ మంత్రి ఈశ్వర్ మన గ్రామం కోసం ఇచ్చిన నిధులను,మనం చేసిన అభివృద్ధిని చూపిస్తూ, రానున్న ఎన్నికలలో బి.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోలి శోభా సురేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు కుంటాల శ్రీనివాస్,ఉప సర్పంచ్ తిరుపతి యాదవ్ నాయకులు ఉప్పుగండ్ల నరేందర్ రెడ్డి,కరుణాకర్ రావు,బొమ్మిన స్వామి, వనజ భాస్కర్ రెడ్డి,ఉప్పులంచ లక్ష్మణ్,మడిగల తిరుపతి,రంగు ప్రభాకర్,బోగ లక్ష్మీనారాయణ,తీగల వేణు, గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పది రోజుల్లో రైతులకు సరిపడా యూరియా అందిస్తాం



పెగడపల్లి, ప్రభాతవార్త:

మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మండలంలోని మూడు సహకార సంఘం సెంటర్లకు 40 టన్నుల యూరియా వచ్చిందని రాబోవు 10 రోజులలో ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగుల శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ సహకారంతో 100 టన్నుల యూరియా పెగడపల్లి మండలానికి తీసుకువచ్చి రైతులందరికీ సరిపడా యూరియా పంపిణీ చేస్తామని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ తెలిపారు. పెగడపల్లిలో సమావేశంలో మాట్లాడుతూ ప్రతిపక్షాల నాయకుల మాటలు నమ్మవద్దని , రైతులెవరు ఆందోళన చెందవద్దని, యూరియా ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమని, బిఆర్ఎస్ పార్టీ హయాంలో కూడా యూరియా కొరత ఏర్పడిందని, రైతుల అవసరాలు తీర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడిందని సరిపడే యూరియా పది రోజుల్లో రైతులకు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఒరగల శ్రీనివాస్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చాట్ల విజయభాస్కర్ ,అడుప తిరుపతి, దేశెట్టి లక్ష్మీరాజ్యం, నాయకులు పూసల తిరుపతి, రమేష్ రెడ్డి ,హనుమంత రెడ్డి, వినోద్ నాయక్, మేక రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# విధులు బహిష్కరించి న్యాయ వాదుల నిరసన

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 8న మేడ్చల్ బార్ అసోసియేషన్ సభ్యుడు సురేష్ బాబు, ఖమ్మం బార్ అసోసియేషన్ సభ్యుడు జహీర్, ఆదిలాబాద్ బార్ అసోసియేషన్ సభ్యుడు ఇజ్జగిరి మనోజ్‌పై జరిగిన దాడులను ఖండిస్తూ పెద్దపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు నిరసన తెలిపారు.న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే ఆమోదించి అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ కోటగిరి శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, జాయింట్ సెక్రటరీ టి.అశోక్, ట్రెజరర్ గౌరిశెట్టి సత్యనారాయణ, సీనియర్ ఈసీ సభ్యులు సంద మొగిలి, జూనియర్ ఈసీ సభ్యులు ఆసరి రమేష్, మోటం శ్రీనివాస్, సభ్యులు బొంకురి సంతోష్, ఎస్.వెంకటేష్, కోట సురేందర్, జాపతి రాజేశం, రాచూరి శ్రీకాంత్, ఎస్.మల్లేశం, కొండ బత్తుల ఆంజనేయులు, మహమ్మద్ ఇమ్రాన్, వడ్లకొండ రమేష్, కుడికియాల శ్రీధర్, అబ్దుల్ మనన్, రెడ్డి నరసింహ, ఎస్.శ్రావణ్ కుమార్, బండారి రమేష్, కుమార్ సంతోష్, కంది అనిల్, పొలగాని సతీష్, రాజు, కార్తీక్, సాబోలు శ్యాంబాబు తదితరులున్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలి

## డిపివో మదన్ మోహన్

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా ప్రారంభించిన ఇళ్ల నిర్మాణాల ను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని డిపివో మదన్ మోహన్ లబ్ధిదారులకు సూచించారు.ఇటీవల ప్రారంభమైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను బుదవారం గొల్లపల్లి మండలం లోని రంగదామునిపల్లె లో డీపీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డిపిఓ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని ఇళ్ల నిర్మాణ దశలను బట్టి బిల్లులు వెంటవెంటనే లబ్ధిదారుల ఖాతాలలో జమ అవుతాయన్నారు. ఇప్పటికీ నిర్మాణం చేపట్టని లబ్ధిదారులు వెంటనే ప్రారంభించి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు లబ్ధిదారుల ఖాతాల్లో వెంటనే జమయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గ్రామంలో ని పారిశుద్ధ్య పనులను పరిశీలించారు . పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలను చైతన్యపరచాలని అధికారులకు సూచించారు. గ్రామంలో నిర్వహిస్తున్న పారిశుద్ధ్య పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వెంట ఎంపీడీవో సామరామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్రవంతి రాథోడ్, కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు జెల్ల అనిల్ యాదవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ లెక్చరర్ అవార్డు గ్రహీత కు సన్మానం



సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా ఉత్తమ లెక్చరర్ అవార్డు గ్రహీత శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్‌ను విద్యా సంస్థల అధ్యాపక బృందం తరపున బుధవారం ఘనంగా సన్మానించారు. జీఎస్పీ ఇం డియా గురు స్టూడెంట్స్ ఉపా ధ్యాయ పేరెంట్స్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో ఉపాధ్యా యుల దినోత్సవ సందర్భంగా అవార్డును అందించారు. అవార్డు గ్రహీత ప్రిన్సిపల్ బండారి కమలాకర్ మాట్లాడుతూ ఇం తటి స్థాయికి రావడానికి కారణమైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలసాని శ్రీనివాస్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




# రాజారాంపల్లిలో చాకలి ఐలమ్మ వర్ధంతి



ఎండపల్లి ప్రభాతవార్త:

వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను రాజారాంపల్లి కూడలి వద్ద ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ అభిమానులు, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి వెల్గటూర్ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, కొంగు నడుముకు చుట్టి, చేత కొడవలి పట్టి, తెలంగాణ రైతాంగ విప్లవాగ్ని చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో బాంచన్ అన్న జనంతో బందూకు పట్టించిన చాకలి ఐలమ్మ ఎందరికో ప్రేరణగా నిలిచి ఉద్యమం ఉవ్వెత్తున ఉప్పెనల ఎగిసిపడేలా చేసిన ఘనత చాకలి ఐలమ్మకు దక్కిందని ఈ సందర్భంగా వారు ఆమె త్యాగాల్ని కొనియాడారు, ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ అభిమానులు, మోకెనపల్లి సతీష్, మాజీ సర్పంచ్ కొమురయ్య, కృష్ణ,మహేష్, దేవేందర్,వెంకటేష్, చెన్న సతీష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఆలయంలో అభిషేకం



ధర్మపురి,ప్రభాతవార్త:

సంకష్టహర చతుర్థి సందర్భంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో గల గణపతి ఆలయంలో బుధవారం అర్చకులు,వేద పండితులు గణపతి ఉపనిషత్తులతో అభిషేకం నిర్వహించారు. అలాగే హారతి,మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమంలో నిర్వహించారు. స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు గణపతి ఆల యంతో పాటు శ్రీ రామలింగేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్లను దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్, పాలక మండలి సభ్యులు గుడ్ల రవీందర్, రాపర్తి సాయి కిరణ్, స్తంభంకాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 16న జాబ్ మేళా నిర్వహణ

## జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు పెద్దపల్లి జిల్లాలోని గూగుల్ పే హైరింగ్ రిక్వెస్ట్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించుటకు సెప్టెంబర్ 16న మంగళవారం రోజున సమీకృత జిల్లా కలెక్టరేట్లో రూమ్ నెంబర్ 225 నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గూగుల్ పే హైరింగ్ రిక్వెస్ట్ కంపెనీలో 20 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్ట్ లు ఖాళీలు ఉన్నాయని, ఈ పోస్టులకు 2బెక్, పాన్ కార్డు, ఆండ్రాయిడ్ మొబైల్ తప్పనిసరిగా ఉండాలని, పోస్టులకు ఇంటర్, డిగ్రీ, ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18 నుంచి 35 లోపు ఉండాలని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు సెప్టెంబర్ 16న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో సమీకృత జిల్లా కలెక్టరేట్‌కు వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8096434123, 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# రైతన్నను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**-పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**-కమాన్ వద్ద పెద్ద ఎత్తున రాస్తారోకో**



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం యూరియా ఇవ్వకుండా రైతులను అరిగోస పెడుతుందని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ నుంచి కమాన్ వద్దకు ర్యాలీ నిర్వహించి, కమాన్ వద్ద పెద్ద ఎత్తున రైతులు, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు వెంటనే యూరియా ఇవ్వాలని, సన్న వడ్లకు చెల్లించాల్సిన బోనస్ వెంటనే విడుదల చేయాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రైతులకు అవసరమైన యూరియా ఇవ్వమని అడిగితే నానారకాలుగా రైతులను అవమానించే విధంగా మాటలు మాట్లాడుతూ, యూరియా కోసం లైన్లలో నిలబడ్డ రైతులను ఉద్దేశించి, కిరాయికి తీసుకొచ్చి పెట్టారని, అంతేకాకుండా వచ్చే పంట కోసం కూడా రైతులు యూరియాను నిలువ చేసుకుంటున్నారని తప్పుడు మాటలు మాట్లాడడం శోచనీయమన్నారు. రైతులకు సరిపడా యూరియా ఇవ్వకుండా రేపు వస్తది, మాపు వస్తది అంటూ కాలయాపన చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా అందించాలని, బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కాంగ్రెస్ నాయకులను ఎక్కడికక్కడ నిలదీయం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్, మాజీ జడ్పిటిసిలు గంట రాములు, వంగల తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ నూనేటి సంపత్, మోహన్ రావుతోపాటు, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, పెద్దపల్లి మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, సుల్తానాబాద్ పట్టణ అధ్యక్షులు గుణపతి, ఓదెల మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకటరెడ్డి, నాయకులు మోబిన్, సలేంద్ర రాములు, ముత్యాల రాజయ్య, నిదానపురం దేవయ్య, తాళ్లపల్లి మనోజ్, పెంచాల శ్రీధర్, మల్లేశం, ఖదీర్ ఖాన్, కొయ్యడ విక్రం, మేడగోని శ్రీకాంత్ ముఖీమ్, మేకల కుమార్, సలేంద్ర శ్రీనివాస్, సందీప్ రావు, శ్యామ్, బాబురావు, గొట్ట మహేష్ తదితరులున్నారు.

# బిసి డిక్లరేషన్ సన్నాహాక సభలో పాల్గొన్న ఒడితల ప్రణవ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి బిసిల సమగ్ర అభివృద్ధి కోసం అనేక సంక్షేమ ప్రాజెక్టులను తీసుకుని బిసీల కులగణన చేసి, 42శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మాణం చేసి కేంద్రానికి పంపించిన నాటి నుండి అమలు చేసేంత వరకు ఇచ్చిన మాటకు కట్టుబడి మడమ తిప్పకుండా అహర్నిశలు కృషి చేస్తున్న సన్నాహాక కార్యక్రమాలలోను, ఈ నెల 15న జరిగే కామారెడ్డిలో కామారెడ్డి బిసి డిక్లరేషన్ విజయోత్సవ సభ ఏర్పాట్లలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లతో పాటు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, కార్పోరేషన్ చైర్మన్లతో పాటు ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ఠాకూర్, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి వెలిశాల రాజేందర్ రావు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్‌బాబు హైద్రాబాద్‌లో జరిగిన టూరిజం ప్లాజాలో జరిగిన సన్నాహాక సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బిసిల కులగణన నాటి నుండి బిసిలకు 42శాతం రిజర్వేషన్‌ను హుజురాబాద్ నియోజకవర్గంలోని సబ్బండ వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని, దేశ స్వాతంత్ర్య చరిత్రలో ఉమ్మడి రాష్ట్రంలో కానీ, ఇప్పటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంలో కానీ బిసిలకు పెద్దపీట వేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికే దక్కుతుందని ఒడితల ప్రణవ్ సమావేశంలో వివరించారు. ఆరు నూరైన.. బిసి డిక్లరేషన్ అనంతరం 42శాతం రిజర్వేషన్లతో రానున్న కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల వాకిళ్లలోకి వెళ్తుందని ప్రజల ఆశీస్సులు ఉన్న ప్రజాప్రభుత్వానికి రానున్న పాతిక సంవత్సరాలు తిరుగులేదని ఒడితల ప్రణవ్ బాబు ఆశాభావం వ్యక్తం చేసారు.

# ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణి నిమిత్తం గోదాంల పరిశీలించిన డి ఆర్ డి ఓ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మహిళా సంఘాల సభ్యులకు పంపిణి చేసే చీరలకు సంబంధంచి నిలువ చేయడానికి అనువైన గోదాం పాయింట్ లను బుధవారం జిల్లా గ్రామీణ భివృద్ధి శాఖ అధికారి యం.రఘువరన్ పరిశీలించడం జరిగింది. జగిత్యాల జిల్లా కేంద్రం లో నాక్ కేంద్రం, మెప్మా సమావేశ మందిరం, కోరుట్ల లో స్త్రీ శక్తి భవనం, మెప్మా సమావేశ మందిరం ని అయన సెర్ప్ ఎపిడీ సునీత తో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా డి ఆర్ డి ఓ మాట్లాడుతూ జిల్లాలో ఐదు చోట్ల స్టోరేజి పాయింట్ లను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా లో రూరల్ మరియు మున్సిపాలిటీ పరిధిలో గల 20886 స్వశక్తి సంఘాలలో 239950 మంది మహిళా స్వశక్తి సభ్యులకు చీరలు ప్రభుత్వం నిర్దేశించిన విధంగా ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు.మెప్మా ఏ.ఓ. శ్రీనివాస్, జిల్లా సెర్ప్ డి. పి. యం లు రమేష్, నారాయణ, నాగేశ్వరావు, ఏపీఎం లు గంగాధర్, దేవ రాజ్, సమత, టి. యం. సి. లు రజిత, రాము, సిబ్బంది గంగార్నా, కృష్ణ మోహన్, సురేందర్ తదితరులు ఉన్నారు.



# తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీక చాకలి ఐలమ్మ

అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



తెలంగాణ పోరాట స్ఫూర్తికి ప్రతీకగా వీరవనిత చాకలి ఐలమ్మ నిలుచున్నందని అదనపు కలెక్టర్ డి.వేణు అన్నారు. బుధవారం అద నపు కలెక్టర్ డి.వేణు సమీ కృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ, చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీక అని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసి వీర వనితగా చరిత్రలో నిలిచి పోయారని, అటువంటి వీరవనితను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సంఘ సేవకురాలుగా, భూమి, భుక్తి కోసం, సాయుధ రైతాంగ పోరాటంలో ప్రదర్శించిన పోరాట పటిమ స్ఫూర్తిదాయకం అని, ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని, ఆమె ఆశయాలను నేటి తరం వారు కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, రజక సంఘ నాయకులు, జిల్లా అధికారులు, బి.సి., కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల పోరాటానికి ప్రతీక ఐలమ్మ

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్**





మెట్ పల్లి,ప్రభాతవార్త:

బడుగు బలహీన, అణగారిన వర్గాల వారి పోరాటానికి ప్రతీక వీరనారి చాకలి ఐలమ్మ అని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మండలంలోని బండలింగపూర్ గ్రామంలో ఐలమ్మ విగ్రహన్ని కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలంగాణ చరిత్రలో అణగారిన వర్గాల ఆత్మగౌరవం,ధైర్యం,పోరాటానికి ప్రతీకగా నిలిచిన విప్లవ నారి చాకలి ఐలమ్మ అని తెలిపారు. భూస్వాముల అణచివేతకు ఎదురొడ్డి,రైతుల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన ఆమె వీరోచిత గాథ ఎప్పటికీ మరువలేనిదని కొనియాడారు.సమానత్వం, న్యాయం కోసం ఆడపిల్ల కూడా అణగారలేదని నిరూపించిన అరుదైన యోధురాలు ఐలమ్మ అన్నారు.ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని,సమాజంలో సమానత్వం నెలకొల్పడం, బలహీన వర్గాల కోసం ఐలమ్మ పోరాటం మనందరికి ఎల్లప్పుడూ ప్రేరణనిస్తుంది అని,ఐలమ్మ ఆత్మస్ఫూర్తి తరతరాలకు వెలుగునిచ్చే జ్యోతి కావాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి, రజక సంఘం పెద్దమనుషులు చెక్కల శ్రీనివాస్,రాజేందర్, బాలరాజు,వెంకటేష్,రాజేష్,నవీన్ నాయకులు ప్రతాప్ రెడ్డి,మురళి, రాజేందర్ గౌడ్,భూమారెడ్డి, నాగార్జున,తదితరులు పాల్గొన్నారు.

# పుష్కరాల కోసం సరైన ఏర్పాట్లు చేపట్టాలి

**-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

ధర్మపురి, ప్రభాతవార్త:

ధర్మపురి క్షేత్రంలో 2027 సంవత్సరంలో నిర్వహించనున్న



పుష్కరాలకు భక్తులు అధిక సంఖ్యలో తల్లి వస్తారని, ఇట్టి పుష్కరాల కోసం అవసర మయ్యే అన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు అవసరమయ్యే ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. రానున్న పుష్కరాల కోసం ధర్మపురి గోదావరి తీరాన గల పుష్కర ఘాట్లను బుధవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి సందర్శించి వాటిని పరిశీలించారు. పుష్కరాలను విజయవంతం చేసేందుకు ఏర్పాట్లపై సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్, స్నాన ఘట్టాలు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, దేవస్థానం ఈవో శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ జక్కు రవీందర్ తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన అంబేద్కర్ సంఘం కన్వీనర్ బంగారు దీపక్

**జగిత్యాల అర్బన్ ప్రభాతవార్త:** జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి మరమ్మతులు చేయాలని జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ డిమాండ్ చేసిన వార్తను ఆగస్టు 14 వ తేదీన పత్రిక ప్రకటనలో ప్రచురించగా కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ స్పందించారు ఈ సందర్భంగా బంగారు దీపక్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి ప్రతిమ మన గౌరవానికి పత్రిక ఇది మన చరిత్ర తెలంగాణ ఆవిర్భానికి గుర్తు ఇంకా ఎక్కడైనా ఇలాంటి విగ్రహాలు దెబ్బతిన్న తక్షణమే మరమ్మత్తులు చేయించడం ప్రజాప్రతినిధులే కాక ప్రతి ఒక్కరి పౌరుని బాధ్యతగా పంచుకోవాలని మన సాంస్కృతిని కాపాడుకోవడం మనందరి ధర్మం రాష్ట్రంలో ఎక్కడైనా మహనీయుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలు తప్పకుండా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది ఈ విషయం తెలిసిన మరమ్మత్తులు చేపించిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు